విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
A.P VISION TV
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శుక్రవారం 09-05-2025 | సంపుటి : 11 | సంచిక : 107 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# ఏపీ రాజధాని అమరావతి.. కేబినెట్ తీర్మానం



అమరావతి, మే 8: ఏపీ కేబినెట్ సమావేశం ముగిసింది. ఈరోజు (గురువారం) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్‌కు ఏపీ కేబినెట్ అభినందలు తెలియజేసింది. ప్రధాని, భారత సైన్యానికి అండగా ఉండాలని నిర్ణయించింది. అలాగే ఏపీ రాజధాని అమరావతిగా కేబినెట్ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపాలని నిర్ణయించింది. 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో సవరణ చేయాలని కేంద్రాన్ని కేబినెట్ కోరింది. పునర్విభజన చట్టంలో రాజధానిగా అమరావతి అని పెట్టాలని మంత్రి మండలి కోరింది. దీని వలన అమరావతికి చట్టబద్ధత కల్పించినట్టు అవుతుందని కేబినెట్ పేర్కొంది. క్యాపిటల్ అమరావతిని ఫ్రీ జోన్‌గా చేసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. 2014 పునర్విభజన చట్టంలో రాజధాని అమరాతి అని లేదని.. ఒకసారి పునర్విభజన చట్టంలో రాజధాని అమరావతి అని నిర్ణయిస్తే రాజధానికి చట్టబద్ధత కల్పించినట్లు అవుతుందని పలువురు న్యాయనిపుణులతో పాటు ఇటీవల సీఎం చంద్రబాబును కలిసిన రైతులు కూడా సూచించారు. ఈ క్రమంలో రాజధాని అమరావతిగా నిర్ణయించి కేబినెట్ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించారు. 2014 పునర్విభజన చట్టాన్ని కేంద్రంలో ఉన్న ఉభయసభలు ఆమోదించాయి. అందువల్ల వాటికి చట్టసవరణ చేయాలి అంటే రాజ్యసభ, లోకసభ చేయాల్సి ఉండటంతో ఏపీ రాజధాని అమరావతి అని పునర్విభజన చట్టంలో సవరణ చేయాలని తీర్మానంలో కేంద్రాన్ని అభ్యర్థించారు. దీనికి సంబంధించి వెంటనే ఢిల్లీలోని ఎంపీలతో మాట్లాడి రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఈ తీర్మానాన్ని ఆమోదించేలా చూడాలని నిర్ణయించారు. అందువల్లే ఈరోజే కేబినెట్‌లో ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. దీనితో పాటు మరో అంశంపై కూడా ఏపీ కేబినెట్‌లో చర్చించారు. ఏపీలో వివిధ సంస్థలకు భూములు కేటాయింపు, రాజధాని అమరావతిలో ఇటీవల కాలంలో సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో భూముల కేటాయింపుపై ఈ సమావేశంలో చర్చించారు. అలాగే గోదావరి బనకచర్ల ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలని మంత్రులకు సీఎం సూచించారు. ఈ ప్రాజెక్ట్ వలన ఎంతో ఉపయోగం ఉందని మంత్రులకు ముఖ్యమంత్రి వివరించారు.

**ఆపరేషన్ సిందూర్‌కు అభినందనలు**

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ఏపీ కేబినెట్ అభినందనలు తెలియజేసింది. సిందూర్ అనే పేరుతో అందరి సెంటిమెంట్‌ను టచ్ చేశారని ఈ సందర్భంగా సీఎం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు పేర్లు పెట్టే సమయంలో అందరికీ దగ్గరయ్యేలా పేర్లు పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

# ముగిసిన అఖిలపక్ష సమావేశం.. ప్రధాని మోదీ కీలక సందేశం



ప్రధాని నరేంద్ర మోదీ అఖిల పక్ష సమావేశంలో ఆపరేషన్ సిందూర్‌పై కీలక సందేశం ఇచ్చినట్లు తెలుస్తోంది. పాకిస్తాన్‌తో పోరులో ప్రతిపక్షాలు తమతో కలిసి నడవాలని ఆయన విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. గురువారం జరిగిన సమావేశం సందర్భంగా ప్రతిపక్ష పార్టీలు ఆపరేషన్ సిందూర్‌పై ప్రశంసలు కురిపించాయి. భారత సైన్యం పాకిస్తాన్‌లోకి చొచ్చుకెళ్లి మరీ ఉగ్రవాదుల స్థావరాలను కూల్చడంపై హర్షం వ్యక్తం చేశాయి.

**100 మంది టెర్రరిస్టుల హతం**

ఆపరేషన్ సిందూర్ గురించి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక విషయాలు వెల్లడించారు. నిన్న పాకిస్తాన్‌లోని 9 ఉగ్రవాదుల స్థావరాలపై జరిగిన దాడుల్లో .. 100 మంది దాకా ఉగ్రవాదులు చనిపోయినట్లు తెలిపారు. ఏప్రిల్ 22 పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా ఈ దాడులు జరిగినట్లు పేర్కొన్నారు. కాగా.. మంగళవారం అర్ధరాత్రి 1.05 గంటలకు ఆపరేషన్ మొదలైంది. మొత్తం 9 ఉగ్రవాదుల స్థావరాలపై మిస్సైళ్ల వర్షం కురిసింది. 25 నిమిషాల్లో ఆపరేషన్ విజయవంతంగా పూర్తయింది.

**సమావేశంలో పాల్గొన్న వారు వీరే..**

రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హోం శాఖ మంత్రి అమిత్ షా, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జై శంకర్, మంత్రులు జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. ఇక, కాంగ్రెస్ పార్టీ నుంచి రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గే వచ్చారు. త్రిణముల్ కాంగ్రెస్ నుంచి సందీప్ బందోపాధ్యాయ.. డీఎంకే నుంచి టీఆర్ బాలు.. సమాజ్ వాదీ పార్టీ నుంచి రామ్ గోపాల్ యాదవ్.. ఆప్ నుంచి సంజయ్ సింగ్.. శివ సేన నుంచి(యూబీటీ) సంజయ్ రౌత్ తదితర పార్టీల వారు హాజరయ్యారు.

# సీఎం చంద్రబాబు భద్రతపై డీజీపీ కీలక ఆదేశాలు



అమరావతి, మే 08: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెక్యూరిటీ విషయంలో పటిష్ట చర్యలు తీసుకోవాలని ఇంటలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్ ఉన్నతాధికారులను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశించారు. సెక్యురిటీ ప్రొటోకాల్స్ పూర్తి స్థాయిలో అమలు చేయాలని.. ఎక్కడా రాజీ పడ వద్దని ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచన చేశారు. అలాగే జన సమూహంలోకి ముఖ్యమంత్రి వెళుతున్న సమయంలో పాటించాల్సిన నిబంధనలు, ప్రత్యేక ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని జిల్లాల ఎస్పీలను ఆయన ఆదేశించారు. ఆ తర్వాత ఇదే విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి డీజీపీ హరీష్ కుమార్ తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తనదైన శైలిలో స్పందించారు. సామాన్య ప్రజలు, కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన మేర భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ ఉన్నతాధికారులకు సిఎం చంద్రబాబు సూచించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌పై ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రతీకార చర్యలకు భారత్ దిగిన సంగతి తెలిసిందే. అనంతరం వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భద్రతా చర్యలు, ప్రజలు, సంస్థల రక్షణతోపాటు వీఐపీల భద్రతపై గురువారం అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ప్రస్తుత పరిస్థితులతోపాటు తదుపరి తీసుకోవాల్సిన భద్రత చర్యలపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అధ్యక్షతన కీలక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమీక్షా సమావేశానికి ఇంటిలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్ర లడ్హాతోపాటు పలువురు కీలక ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఆ క్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భద్రత విషయంపై కీలక సమీక్ష నిర్వహించారు.

# సరిహద్దులో టెన్షన్.. టెన్షన్.. రంగంలోకి యుద్ధ విమానాలు

ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్– పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. డ్రోన్స్ తో భారత్ పై దాడులకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోంది. పాక్ దాడులను భారత ఆర్మీ తిప్పికొడుతోంది. రంగంలోకి దిగిన భారత యుద్ధవిమానాలు.. గగనతలంలో నిరంతరం గస్తీ కాస్తున్నాయి. అలాగే, మిసైల్ డిఫెన్స్ వ్యవస్థలను కేంద్రం యాక్టివేట్ చేసింది. మరోవైపు, నియంత్ర రేఖ వెంబడి పాక్ సైన్యం కాల్పులకు తెగబడుతోంది. ఈ క్రమంలో పాక్ సరిహద్దు రాష్ట్రాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నారు. సరిహద్దు దగ్గర అనుమానాస్పదంగా కనిపిస్తే కాల్చివేసేలా భారత ఆర్మీ ఉన్నతాదికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మే 9 వరకు సరహద్దు ప్రాంతాలైన జోధ్‌పూర్, బికనేర్, కిషన్‌ఘర్ విమానాశ్రయాల మూసివేస్తున్నట్లు తెలిపారు. పంజాబ్ సరిహద్దులోని ఆరు జిల్లాల్లో పాఠశాలల మూసివేశారు.

# భారీ ఎన్‌కౌంటర్..

## కీలక మావో నేతలు హతం

ఛత్తీస్‌గఢ్, మే 8: మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ఆపరేషన్ కర్రెగుట్టలు మరింత దూకుడుగా కొనసాగుతోంది. తెలంగాణ – బీజాపూర్ సరిహద్దుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో కీలక మావోయిస్టుల నేతలు హతమయ్యారు. బీజాపూర్ జిల్లా ఉసూరు బ్లాక్ లంకపల్లి అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ కాల్పుల్లో మావోయిస్ట్ కేంద్ర కమిటీ సభ్యుడు చంద్రన్న, ఎస్.జెడ్.సీ.మెంబర్ బండీ ప్రకాశ్ సహా 8 మంది మావోయిస్టులు హతమైనట్లు సమాచారం. అయితే ఎన్ కౌంటర్ మృతులపై పోలీసు అధికారులు ప్రకటన చేయాల్సి ఉంది. ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. కాగా.. ఛత్తీస్‌గఢ్ – తెలంగాణ సరిహద్దు బీజాపూర్ జిల్లాలో ఈరోజు (గురువారం) ఉదయం నుంచి కూడా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిన్న కూంబింగ్‌కు వెళ్లిన భద్రతా బలగాలకు పది మందితో కూడిన మావోయిస్టులు తారసబడ్డట్టు తెలుస్తోంది. వారిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు చంద్రన్న కూడా ఉన్నట్లు సమాచారం. ఈ విషయాన్ని ఇంకా ధృవీకరించాల్సి ఉంది. ఈ ఎన్‌కౌంటర్‌పై పౌరహక్కుల సంఘాలు కూడా ఆరా తీస్తున్నాయి. చంద్రన్న చాలా కీలకమైన నేత. తెలంగాణకు సంబంధించి నాయకత్వంలో చంద్రన్న, రాష్ట్ర కార్యదర్శి దామోదర్ కీలక భూమిక పోషిస్తున్నారు. కర్రెగుట్టల్లో ఉన్న గుహలు చంద్రన్న ఆధ్వర్యం లోనే ఆపరేషన్ అంతా కొనసాగినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే చంద్రన్న కూడా ఈ ఎన్‌కౌంటర్‌లో చనిపోయినట్లు సమాచారం. కానీ భద్రతా బలగాలు, పోలీసులు దీనిని ఇంకా ధృవీకరించడం లేదు. అయితే ఆపరేషన్ కగార్‌కు తెలంగాణకు ఎటువంటి సంబంధం లేదని ఈ మధ్యకాలంలో తెలంగాణ నేతలు, మంత్రి సీతక్కతో పాటు ఓ మీడియా చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినవిషయంతెలిసిందే. ఇప్పుడు జరిగిన ఎన్‌కౌంట ర్ తెల ంగాణ పోలీసులకు తెలిసి జరిగిందా లేదంటే కేంద్ర భద్రతా బలగాల ఆధ్వర్యంలో జరిగిందా తెలియాల్సి ఉంది.

# మోదకొండమ్మ జాతరకు సర్వం సిద్ధం



అమరావతి, మే 08: ఆంధ్రప్రదేశ్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా పాడేరులోని మోద కొండమ్మ అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహిస్తామని మహిళా, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గురువారం అమరావతిలో వెల్లడించారు. మే 11 నుంచి 13వ తేదీ వరకు మూడు రోజులపాటు ఈ అమ్మవారి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులోని గిరిజనుల కొంగు బంగారంగా పూజలందుకునే ఈ అమ్మ వారి జాతరను ఏపీ ప్రభుత్వ పండుగగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ సారి అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. అమ్మవారికి పసుపు, కుంకుమ ఇచ్చి మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. గిరిజన సాంప్రదాయ వంటలు అన్నం, పప్పు, బూరెలు, అరిసెలు, అట్లు నైవేద్యంగా సమర్పిస్తామని చెప్పారు. తెలంగాణాలో సమ్మక్క, సారలమ్మ తరహాలోని ఆంధ్రప్రదేశ్‌లోనూ మోదకొండమ్మ అమ్మవారి జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేవాలయం ఒకచోట, అమ్మవారి పాదాలు మరోక చోట ఉండడం ఈ గిరిజన జాతర ప్రత్యేకతలన్నారు.

# మంత్రి లోకేష్ కృషితో ఏపీకి మరో భారీ పెట్టుబడి

తిరుపతి: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మంత్రి నారా లోకేష్ ఇవాళ(గురువారం) పర్యటించారు. యువగళం పాదయాత్రలో భాగంగా నారా లోకేష్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రప్పించే పనిలో లోకేష్ బిజీగా ఉన్నారు. లోకేష్ అవిశ్రాంత కృషితో రాష్ట్రానికి మరో మెగా పెట్టుబడి వచ్చింది. సత్యవేడు నియోజక వర్గం శ్రీ సిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఏర్పాటుకు ఈరోజు(మే8)న భూమి పూజ చేశారు. రూ. 839 కోట్లతో ఐదు అనుబంధ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీకి భూమి పూజ చేయడంతో 20 లక్షల ఉద్యోగాల లక్ష్యాన్ని చేరుకునే దిశగా రాష్ట్రంలో మరో అడుగు పడింది. రూ. 5,001 కోట్ల పెట్టుబడిలో భాగంగా 2 వేల ఉద్యోగావకాశాలను



కల్పించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మీడియాతో మాట్లాడారు. ఏపీ ఆర్థిక చరిత్రలో ఎల్జీ సంస్థ ఏర్పాటు చరిత్రలలో నిలిచిపోయే అంశమని తెలిపారు. ఎల్జీ తమ సంస్థలు ఏర్పాటు చేయడంతో ఇక్కడ ఎల్జీ సిటీ ఏర్పడనుందని అన్నారు. విదేశీ సంస్థల ప్రతినిధుల రాకపోకలకు రాబోయే నాలుగు సంవత్సరాల్లో తిరుపతికి అంతర్జాతీయ విమానయానం పెరిగేలా చేస్తామని చెప్పారు. పరిశ్రమలు తీసుకు రావటానికి మంత్రులు, కలెక్టర్లు మాత్రమే కాదని..ప్రతి నియోజక వర్గం మరో నియోజక వర్గంతో పోటీ పడాలని అన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అన్ని రకాలుగా తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఎల్జీ సంస్థ రూ.5000 కోట్లతో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమ ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని పెట్టుబడులు పెట్టే నమ్మకాన్ని తెచ్చిందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కాగా.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటిస్తున్న నేపథ్యంలో ముందస్తు అనుమతితో ఇవాళ కేబినెట్‌కు రావడం లేదని సమాచారం ఇచ్చారు. రేపు(శుక్రవారం) సత్య సాయి జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఆ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ఇవాళ కేబినెట్ సమావేశానికి మరో మంత్రి పయ్యావుల కేశవ్ హాజరు కాలేదు.

# 100 మంది ఉగ్రవాదులు హతం: రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ అధ్యక్షతన అఖిలపక్షం సమావేశమైంది. ఈ సమావేశానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోపాటు కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, విపక్ష నేతలు హాజరయ్యారు. దాదాపు గంటన్నంపాటు సాగిన అఖిలపక్ష భేటీలో.. ఆపరేషన్ సిందూర్, సరిహద్దు భద్రతా వివరాలను రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్‌లో కనీసం 100 మంది ఉగ్రవాదులు చనిపోయి ఉంటారని ఆయన చెప్పారు.

# సంపాదకీయం

శుక్రవారం 09-05-2025

## పాకిస్తాన్ లెక్క సరిచేసిన మోదీ

పహల్గాం, పఠాన్‌కోట్, రియాసీ వంటి దాడులతో భారత్‌పై ఉగ్రవాద దాడులు కొనసాగుతున్నాయి. ఈ దాడుల వెనుక పాకిస్థాన్‌లోనిజైషేమహ్మద్,లష్కరేతోయిబా,హిజ్బుల్ ముజాహిద్దీన్ వంటి సంస్థలు నడిపే శిక్షణ శిబిరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ శిబిరాలు ఉగ్రవాదులకు శిక్షణ, ఆయుధాలు, సొరంగాల నెట్‌వర్క్‌ల ద్వారా భారత్‌లోకి చొరబాటు వంటి సౌకర్యాలను అందిస్తున్నాయి. పాకిస్తాన్ వక్రబుద్ధి ఏమాత్రం మారడంలేదు. బోర్డర్‌లో బరి తెగించి వ్యవహరిస్తూనే ఉంది. భారత్–పాకిస్తాన్ సరిహద్దుల్లో యుద్ధ పరిస్థితులు కమ్ముకొస్తున్నా. . తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నా.. ఉగ్ర శిబిరాలే టార్గెట్‌గా ఇండియన్ ఆర్మీ విరుచుకుపడుతున్నా.. దాయాది దేశంలో మార్పు కనిపించడంలేదు. గత కొద్దిరోజులుగా జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లో పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూనే ఉంది. పహల్గామ్ ఉగ్రదాడికి బదులుగా పాక్ ఉగ్రస్థావరాలే లక్ష్యంగా ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సిందూర్ పేరుతో మెరుపు దాడులు చేపట్టింది. ఉగ్రస్థావరాలపై భారత్ జరిపినదాడుల్లో దాదాపు 100 మందికిపైగా ఉగ్రవాదులు మరణిం చారు. అదేసమయంలో.. పాక్ రేంజర్లు బోర్డర్‌లో రెచ్చిపోయి వ్యవహరిస్తున్నారు. సరిహద్దుల్లో విచక్షణారహితంగా కాల్పులు జరుపుతూ భారత పౌరుల ప్రాణాలు తీస్తున్నారు. ఇండియన్ ఆర్మీ స్ట్రాంగ్ ఎటాక్‌తో.. ఏం చేయాలో అర్థం కాని పాక్ సైన్యం అమాయకులను పొట్టనబెట్టుకుంటోంది. మరోసారి సరిహద్దుల్లో కాల్పులు జరపడంతో 15 మంది భారత పౌరులు మృతి చెందగా..50మందివరకు గాయపడినట్లు ఇండియన్ ఆర్మీ ప్రకటించింది.ఇక.. మృతుల్లో నలుగురు చిన్నారులు ఉన్నారు. మృతులతోపాటు గాయపడ్డవారంతా పూంచ్ జిల్లాకు చెందినవారిగా గుర్తించారు.గాయపడ్డవారిలోనూ పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆర్మీ అధికారులు తెలిపారు. పూంచ్, తంగ్ధర్ సెక్టార్లలో పాక్ బలగాల కాల్పులు కొనసాగుతున్నాయని పేర్కొంది. సాధారణ నివాస ప్రాంతాలే లక్ష్యంగా పాక్ సైన్యం కాల్పులకు పాల్పడుతోందని ఇండియన్ ఆర్మీ తెలిపింది. అయితే.. భారత సైన్యం కాల్పుల్లో పలువురు పాక్ సైనికులు మృతి చెందినట్లు పేర్కొంటున్నారు.మొత్తంగా.. ఆపరేషన్ సిందూర్‌తో పహల్గామ్ ఉగ్రదాడికి భారత్ స్ట్రాంగ్ కౌంటర్ ఇవ్వగా.. ఎల్‌వోసీ వెంట గ్రామాలపై విచక్షణారహితంగా కాల్పులు జరుపుతూ పాక్ తన కుట్ర బుద్ధిని ప్రదర్శిస్తోంది.జైషే మహ్మద్ కార్యాచరణ కేంద్రంగా పిలిచే ఈ శిబిరం సరిహద్దుకు 100 కి.మీ. దూరంలో ఉంది. పుల్వామా దాడి సహా అనేక కుట్రలు ఇక్కడ పురుడు పోసుకున్నాయి. మసూద్ అజార్ ఈ కేంద్రాన్ని తన నివాసంగా కూడా ఉపయోగిస్తాడు. ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ వంటి నాయకుల కుటుంబాలతో సహా 600 మంది ఉగ్రవాదుల నివాసాలు ఈ క్యాంపస్‌లో ఉన్నాయి. ఆత్మాహుతి దాడులకు శిక్షణ, ప్రణాళికలు ఇక్కడే జరుగుతాయి.జమ్మూకశ్మీర్‌లోని సాంబా సెక్టర్‌కు ఆరు కి.మీ. దూరంలో ఉన్న ఈ శిబిరం సొరంగాల తవ్వకంలో కేంద్రంగా ఉంది. షకర్గర్ ప్రాంతంలో జైషే, లష్కరేలు సొరంగాల నెట్‌వర్క్‌ను విస్తరించాయి. మత్తు పదార్థాల రవాణా, హిజ్బుల్ ముజాహిద్దీన్ కమ్యూనికేషన్ సెంటర్లు, ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్‌కు పారాగ్లైడింగ్ శిక్షణ వంటివి ఇక్కడ జరుగుతాయి. పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్ దాడికి ఇక్కడే ఉగ్రవాదులకు బ్రెయిన్‌వాష్ చేశారునియంత్రణ రేఖకు 35 కి.మీ. దూరంలో ఉన్న ఈ శిబిరం జైషే ఆయుధాగారంగా పనిచేస్తుంది. 125 మందికి శిక్షణ సౌకర్యాలతో, హఫీజ్ అబ్దుల్ షకూర్ నేతత్వంలో నడుస్తుంది. 2016 నగ్రోటా ఆర్మీ క్యాంప్ దాడి, 2023 పూంఛ్, రియాసీ దాడులకు ఈ కేంద్రం బాధ్యత వహించింది. ఆయుధాలు, మందుగుండు సామగ్రిని ఇక్కడ నిల్వ చేస్తారు.సరిహద్దుకు 30 కి.మీ. దూరంలో 82 ఎకరాల్లో విస్తరించిన ఈ క్యాంపస్ లష్కరే హెడ్‌క్వార్టర్‌గా పనిచేస్తుంది. మదర్సా, మార్కెట్‌లతో సహా 1000 మందికి శిక్షణ సౌకర్యాలు ఉన్నాయి. ఒసామా బిన్ లాడెన్ 2000లో 10 మిలియన్ డాలర్లు విరాళంగా ఇచ్చాడు. 26/11 ముంబై దాడిలో పాల్గొన్న అజ్మల్ కసబ్ ఇక్కడ శిక్షణ పొందాడు. హఫీజ్ సయీద్, జకీర్ రహ్మాన్ లఖ్వీ వంటి నాయకులు ఇక్కడ నివసిస్తారు.పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని భింబెర్ జిల్లాలో ఉన్న ఈ శిబిరం లష్కరే లాంచ్‌ప్యాడ్‌గా పనిచేస్తుంది. 150 మందికి శిక్షణ సౌకర్యాలతో, పూంఛ్, రాజౌరి, రియాసీ సెక్టార్లలోకి ఉగ్రవాదులను పంపిస్తుంది. ఖాసీం గుజ్జర్, అనాసీరార్ నేతత్వంలో నడుస్తుంది. 2000 నుంచి పఠాన్ కోటను చేస్తున్న ఈ శిబిరం లష్కరే కీలక కేంద్రం. 250 మందికి శిక్షణ సౌకర్యాలతో, జీపీఎస్, మ్యాప్ రీడింగ్, ఆయుధ వినియోగంపై శిక్షణ ఇస్తుంది. హఫీజ్ సయీద్ తరచూ ఇక్కడ కొత్త ఉగ్రవాదులను స్వాగతిస్తాడు. పాక్ ఐఎస్ఐ, సైన్యం ఈ కేంద్రానికి ఆయుధాలు సమకూరుస్తాయి. సరిహద్దుకు 15 కి.మీ. దూరంలో ఉన్న ఈ శిబిరం 50 మందికి శిక్షణ సౌకర్యాలను కలిగి ఉంది. మోహద్ ఇర్ఫాన్ ఖాన్ నేతత్వంలో, 1995లో జమ్మూలో వరుస పేలుళ్లకు ఈ కేంద్రం బాధ్యత వహించింది. నివాస భవనాలతో చుట్టుముట్టబడిన ఈ శిబిరం దాడులకు ప్రణాళికలు రచిస్తుంది200 మందికి శిక్షణ సౌకర్యాలతో ఈ క్యాంపస్ పర్వత యుద్ధ తంత్రాలపై శిక్షణ ఇస్తుంది. సయ్యద్ సలాహుద్దీన్ నేతత్వంలో, బోర్డర్ యాక్షన్ టీమ్, స్నైపింగ్ టెక్నిక్‌లు నేర్పిస్తారు. ఆయుధాలు, ప్రచార సామగ్రి పెద్ద ఎత్తున నిల్వ చేస్తారు.జైషే మహ్మద్ యొక్క మరో కీలక శిబిరం, ముఫీ అస్గర్ ఖాన్ కశ్మీరీ నేతత్వంలో నడుస్తుంది. పాక్ ఎస్ఎస్ఐ కమాండోలు ఇక్కడ శిక్షణ ఇస్తారు. జమ్మూకశ్మీర్‌లోకి ఉగ్రవాదులను తరలించేందుకు రవాణా కేంద్రంగా పనిచేస్తుంది.పాకిస్థాన్‌లోని ఈ శిక్షణ శిబిరాలు భారత్‌పై ఉగ్రవాద దాడులకు కేంద్ర బిందువులుగా పనిచేస్తున్నాయి.

# ఆర్‌ఆర్‌ఆర్' సౌత్ అలైన్‌మెంట్ లో మార్పులు

హైదరాబాద్, మే 8, రీజినల్ రింగ్ రోడ్డు (దక్షిణ భాగం) నిర్మాణంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. అలైన్‌మెంట్‌ను పరిశీలించిన అనంతరం? పలు మార్పులు సూచించారు. ఎటువంటి పొరపాట్లకు తావివ్వరాదని అధికారులకు స్పష్టం చేశారు.రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ నిర్ణయాలు తీసుకునే పనిలో ఉంది. తాజాగా ముఖ్యమంత్రి రెడ్డి?ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం నిర్మాణ పనులపై సమీక్షించారు. అధికారులకు కీలక సూచనలు చేశారు.తెలంగాణలో వచ్చే 50 ఏళ్ల అవసరాలకు తగినట్లుగా రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్ల నిర్మాణం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇతర రహదారుల నిర్మాణం, జంక్షన్లు, వాటి మధ్య అనుసంధానత ఉండాలని సూచించారు. ఆర్‌ఆర్‌ఆర్ (దక్షిణ భాగం) కు సంబంధించిన అలైన్‌మెంట్‌ను పరిశీలించిన అనంతరం?.. పలు మార్పులు సూచించారు.

ఆర్‌ఆర్‌ఆర్(సౌత్) పనులు – సీఎం కీలక సూచనలు:ఆర్‌ఆర్‌ఆర్ (దక్షిణ భాగం)కు సంబంధించిన అలైన్‌మెంట్‌కు సంబంధించి అటవీ ప్రాంతం, జల వనరులు, మండల కేంద్రాలు, గ్రామాల విషయంలో ముందుగానే లైడర్ సర్వే చేపట్టాలని ఆదేశించారు.అలైన్‌మెంట్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎటువంటి పొరపాట్లకు తావివ్వరాదని స్పష్టం చేశారు.శాటిలైట్ టౌన్‌షిప్‌లు, పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు అనుగుణంగా రేడియల్ రోడ్లకు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.ఓఆర్‌ఆర్ నుంచి ఆర్‌ఆర్‌ఆర్ వరకు అనుసంధానం చేసే రేడియల్ రోడ్ల నిర్మాణం ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.హైదరాబాద్ నుంచి వెళ్లే జాతీయ, రాష్ట్ర రహదారులు ఆర్‌ఆర్‌ఆర్ వెలుపలికి వెళ్లే ప్రాంతంలో తగు రీతిలో ట్రంపెట్స్ నిర్మించాలి. ఎటువంటి గందరగోళానికి తావులేకుండా, ట్రాఫిక్ సిగ్నల్స్ లేకుండా దాటేలా చూడాలని దిశానిర్దేశం చేశారు.హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారిలో ఎలివేటెడ్ కారిడార్, నూతన అలైన్‌మెంట్‌కు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా ఓఆర్‌ఆర్ నుంచి మంచిర్యాల వరకు నూతన రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రత్యామ్నాయ అలైన్‌మెంట్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఆ మార్గంలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను పరిశీలించాలన్నారు. ఈ నూతన రహదారులకు సంబంధించి జాతీయ రహదారుల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు.తెలంగాణకు మరో మణిహారంగా రీజినల్ రింగు రోడ్డు ప్రాజెక్టు నిలవనుంది. ఆర్‌ఆర్‌ఆర్‌ను 348 కిలోమీటర్ల పొడవున రెండు భాగాలుగా (ఉత్తర, దక్షిణ) నిర్మించనున్నారు. దీనికి పది వేల ఎకరాల వరకు భూసేకరణ చేపట్టాల్సి ఉంటుంది.

ఇప్పటికే ఈ ప్రక్రియ కూడా షురూ అయింది.రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగంలో భూసేకరణతో పాటు ఇతర ప్రాథమిక ప్రక్రియలు మొదలయ్యాయి. మొత్తం ఐదు ప్యాకేజీల్లో చేపడుతున్నారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల మీదుగా దీన్ని నిర్మించనున్నారు. ప్రధానంగా ఔటర్ రింగ్ రోడ్డు తోపాటు.. జాతీయ రహదారులు, ఇతర జిల్లా కేంద్రాలకు వెళ్లే మార్గాలను దృష్టిలో పెట్టుకుని ఇంటర్‌ఛేంజ్‌లను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 11 ఇంటర్‌ఛేంజ్‌లతో పాటు టోల్‌ప్లాజాలు, రెస్టరూంలు, సర్వీసు రోడ్లు, బస్‌బేలు, ట్రక్ బేలు నిర్మించనున్నారు ఇప్పటికే పలువురు రైతులు భూసేకరణను వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేస్తున్నారు. కొందరు బాధితులు ఇప్పటికే న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

వీరితో అధికారులు చర్చలు జరుపుతోంది. నష్ట పరిహారం విషయంలో చర్చలు కొలిక్కి వస్తే? ఉత్తర భాగం పనులు పూర్తిస్థాయిలో సుగమం అవుతుందని స్పష్టం చేస్తున్నారు.హైదరాబాద్‌కు చుట్టూ 60 – 70 కిలోమీటర్ల అవతల తెలంగాణలోని పలు ప్రధాన జిల్లాల మీదుగా రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఇక దక్షిణ భాగం 182 కిలోమీటర్ల మేర ఉంటుందనేది ప్రాథమిక అంచనా. ఇది సంగారెడ్డి నుంచి కంది,నవాబ్‌పేట, చేవెళ్ల, షాబాద్, షాద్‌నగర్, ఆమన్‌గల్, మర్రిగూడ, సంస్థాన్ నారాయణపూర్ మీదుగా చౌటుప్పల్ వరకు పొడవు విస్తరించి ఉండనుంది. ఇక్కడ కూడా భూసేకరణ విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వీటిని అధిగమించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

## దేశిని కోటి ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ గౌడ్, జన్మదిన వేడుకలు...




జమ్మికుంటగురువారం రోజునబీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్ 58వ. పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇల్లందకుంట టెంపుల్ మాజీ చైర్మన్ దేశిని కోటి, ఆధ్వర్యంలో కేక్ కట్ కట్ చేసి జమ్మికుంట బొమ్మల గుడి శివాలయంలో పోన్నం ప్రభాకర్ గౌడ్ పేరుతో ప్రత్యేక పూజలు చేయించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా దేశిని కోటి, మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ అన్న ఎన్ ఎస్ యు ఐ నాయకుడి నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగాడని కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంట్లో ప్రాణాలకు తెగించి కొట్లాడిన గొప్ప నాయకుడని నాడు ఆంధ్ర నాయకులు పెప్పర్స్ స్ప్రే దాడి చేసినా కూడా తెలంగాణ రాష్ట్ర కోసం తెలంగాణ ఎంపీల అందరిని ఒక తాటిపై తీసుకొచ్చి సోనియా గాంధీని మరియు ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ ను మెప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు పోన్నం ప్రభాకర్ అని.ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గా ఉండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని ఉద్యోగులకు విద్యార్థులకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రిని మెప్పించి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపి ఢిల్లీలో ధర్నా చేసి బీసీ రిజర్వేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నాడని పోన్నం ప్రభాకర్ గౌడ్, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఎప్పుడూ చల్లగా ఉండాలని రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి రాజేశ్వరరావు, సుంకరి రమేష్, సాయిని రవి, జమ్మికుంట మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న,.మారెపల్లి బిక్షపతి, ఎలగందుల శ్వేత, శ్రీహరి .పిట్టల శ్వేత రమేష్. పొనగంటి సారంగం. దిడ్డి రామ్మోహన్. కుదాడి రాజన్న. గుల్లి పూలమ్మ మొగిలి. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న, కాంగ్రెస్ నాయకులు పూదరి శివ, మర్రి రాంరెడ్డి, పంజాల అజయ్,ముద్దమల్ల రవి, పోతుల శ్రీనివాస్, అశోక్, రాజ్ కుమార్, శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు పర్లపెల్లి నాగరాజు, సజ్జాద్ మొహమ్మద్, పాతకాల రమేష్, రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు..

## నకిలీ విత్తనాల రవాణా విక్రయాలపై ప్రత్యేక నిఘా

### పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ



సిద్దిపేట నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పోలీస్ కమిషనరేట్ లో టాస్క్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటుఅనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్షనకిలీ విత్తనాలతో రైతులను మోసం చేయాలని చూస్తే సహించం.నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేస్తామనిపోలీస్ కమిూషనర్ డాక్టర్ బి. అనురాధ అన్నారు..ధనార్జనే ధ్యేయంగా కొంతమంది అక్రమార్కులు ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నకిలీ విత్తనాలు, కొన్ని కంపెనీలు కాలం చెల్లిన విత్తనాలను రీసైక్లింగ్ చేసి కొత్త విత్తనాలు అని చెప్పి రైతులకు అమ్మడం తీరా అవి సరైన దిగుబడి రాక రైతులు నష్టపోతున్నారు. రైతులు నకిలీ, కల్తీ విత్తన ముఠాల బారిన పడకుండా మేలు రకం విత్తనాలు విక్రయించే విధంగా నకిలీ, కల్తీ విత్తనాలు స్మగ్లింగ్ పై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో పోలీసు అధికారులు అప్రమత్తతో సమాచారాన్ని సేకరించి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. వానాకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో నకిలీ విత్తనాలను విక్రయించేందుకు కొందరు ప్రయత్నాలు చేయడం జరుగుతుంది. వారిని అరికట్టడం లో భాగంగా వ్యవసాయశాఖ, టాస్క్ ఫోర్స్, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందితో కలిసి సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ బృందాలు రైతులను మోసం చేసే, నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని గుర్తించి వారిపై గతంలో కేసులు నమోదైన వారిపై నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించి వారిపై కఠినంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.సిద్దిపేట జిల్లా పరిధిలో విత్తన, ఎరువుల దుకాణాలను, గోడౌన్లను ఆకస్మికంగా తనిఖీలు, అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్షలకు పంపించడం, రవాణా వాహనాలను కూడా ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుంది. లైసెన్స్ లు లేకుండా వ్యాపారం చేసే వారిపై, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశాల జారీ చేయడం జరిగింది. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల నుంచి విత్తనాలను వినియోగించేలా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణాను జరిగే ప్రాంతాలు, మార్గాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు చేయడంతోపాటు నకిలీ, కల్తీ విత్తనాల అక్రమ రవాణాను, సరఫరా నిరోధించేందుకు ఇన్‌ఫార్మర్ వ్యవస్థను పటిష్టం చేయడం జరిగిందిని నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేయడానికి వెనుకడుగు వేయమని హెచ్చరించారు.నకిలీ విత్తనాలు కలిగి ఉన్న రైతులకు అమ్మడానికి ఎవరైనా ప్రయత్నించిన వెంటనే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించా లని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## ఓల్డ్ బస్తీలో...మిస్ వరల్డ్ ప్రతినిధుల హెరిటేజ్ వాక్

### చార్మినార్, లాడ్ బజార్ లకు గ్లోబల్ ఎక్స్పోజర్

హైదరాబాద్ 08,హైదరాబాద్ లో నిర్వహించే మిస్ వరల్డ్ ఈవెంట్ తో చార్మినార్, లాడ్ బజార్ లకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు దక్కనుంది.మిస్ వరల్డ్ ఈవెంట్ లో భాగంగా ఈ నెల13 న సాయంత్రం హైదరాబాద్ నగరంలోని చార్మినార్ , లాడ్ బజార్ లలో హైదరాబాద్ తో పాటు చార్మినార్ , లాడ్ బజార్ సాంస్కృతిక వైభవాన్ని,వైవిధ్యాన్ని చారిత్రక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేసేలా హెరిటేజ్ వాక్ నిర్వహించనున్నారు. లాడ్ బజార్ లో మిస్ వరల్డ్ ప్రతినిధులు స్థానిక కళాకారులతో మాట్లాడనున్నారు.120 దేశాల మిస్ వరల్డ్ ప్రతినిధులు హాజరయ్యే.... ఈ హెరిటేజ్ వాక్ ను 150 కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం కానుంది. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ఈ ఈవెంట్ ను తిలకిస్తారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం శ్రీ రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా అధికార యంత్రాంగం పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను తెలంగాణకు ఆకర్షించేలా ప్రణాళిలు సిద్ధం చేశారు. చారిత్రక చార్మినార్ కట్టడం, లాడ్ బజార్ ప్రత్యేకతలను మిస్ వరల్డ్ ప్రతినిధులు వివరించి వరల్డ్ టూరిస్ట్ డెస్టినేషన్ స్పాట్ గా ప్రమోట్ చేయనున్నారు.

## ల్యాంగ్ మైన్ పేలుడులో ముగ్గురు పోలీసులు మృతి

ములుగు వాజేడు – పేరూరు అడవుల్లో ముగ్గురు పోలీసులు మృతి చెందారు. పోలీసులను టార్గెట్ చేసి మావోయిస్టులు ల్యాండ్ మైన్ పేల్చారు. రోటీన్ కూంబింగ్ చేస్తున్న పోలీసుల పైకి ల్యాండ్ మైన్ బ్లాస్ట్ చేసారు.ఒక్కసారిగా పోలీసులపై కాల్పులు జరిపి ఐఈడీ పేల్చివేసారు.ఘటనలోరొటీన్ కూంబింగ్ కి వెళ్ళిన ముగ్గురు స్పెషల్ పార్టీ పోలీసులు మృతి చెందారు. ముగ్గురికి గాయాలు అయ్యాయి. ముందుగాల్యాండ్ మైన్ పేల్చిచ తరువాత తీవ్రంగా కాల్పులు జరిపారు గాయపడ్డ పోలీసులను హాస్పిటల్ తరలించారు.

## గొంతు కోసి మహిళ హత్య

హైదరాబాద్ చంద్రయాన్ గుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో కేశవగిరి ప్రాంతంలో ఉన్న ఒక ఇంట్లో నుండి మంటలు వస్తుండటం తో స్థానికులు 100 డయల్ చేసి మంటలను ఆర్పగా ఇంట్లో మహిళను గొంతు కోసి కాల్చిహత్య చేసినట్లు తెలిసింది. డివిజన్ నైట్ ఆఫీసర్ బండ్లగూడ ఇన్స్పెక్టర్ గురునాథ్ సంఘటన స్థలానికి చేరుకొన్నారు , సైబర్ క్రైమ్‌డీసీపీకవిత కూడా వచ్చి ఇది హత్య చేసి కాల్చినట్లుఅని నిర్ధారించారు. ఇంట్లో ఉన్న వస్తువులను వెదక గా ఆమె పేరు కేతవత్ బుజ్జి భర్త రూప్ల గా గుర్తించారు ఆమెకు ఒక కొడుకు అతను అప్పుడప్పుడు వచ్చి వెళుతుంటాడు మహిళ కూలి చేసుకొని బ్రతుకుతుంది అని తెలిసింది సంఘటన విషయం తెలుసుకొన్న చంద్రయాన్ గుట్ట ఇన్స్పెక్టర్ గోపి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు

## మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి మృతి

హైదరాబాద్ ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి గురువారం ఉదయంమరణించారు. అయన మృతి పట్ల మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సంతాపం తెలిపారు. హబ్సిగూడ లోని నివాసానికి వెళ్లిరాజిరెడ్డిపార్థీవదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## పట్టుదలతో చదివి మీ లక్ష్యాలను అధిగమించండి...

### గోదావరిఖని ఏసిపి మడత రమేష్.

కమాన్ పూర్‌ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి మీ లక్ష్యాలను అధిగమించాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. ఎయిట్ ఇంక్ లైన్ కాలనీకి చెందిన స్పందన పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.క్రమశిక్షణతో బాగా చదివి మీ లక్ష్యాలను సాధించుకోవాలని రామగుండం ఏసిపి మడత రమేష్ అన్నారు. తను చాంబర్లో ఇటీవల ఎస్ఎస్సి పరీక్షలలో అత్యధిక మార్పులు సాధించిన స్పందన మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులను సన్మానించి మాట్లాడారు. ఈ సందర్భంగా క్రమశిక్షణతో చదువుపై పట్టు పెంచుకొని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని తద్వారా మీరు ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్ బాగుండాలంటే విద్యార్థిని విద్యార్థులు మొబైల్ కు దూరంగా ఉండాలని అప్పుడే చదువుపై శ్రద్ధ అలవాటు ఉందని అన్నారు.

యోగ క్రీడల ద్వారా శరీరాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకొని ముందుకు సాగాలని విద్యార్థులను కోరారు. పిల్లలు ఎంచుకున్న మార్గాన్ని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఆర్.తనయ 575, ఏ. భాను శ్రేయ 567, ఎం.అక్షర 562, కే.శ్రీజ 561, ఏ.ప్రభాస్ 559, ఈ. స్ఫూర్తి 554, ఏ.ప్రణవ్ 538, ఎన్. శ్రీ హర్షిని 536, సిహెచ్.ఆశ్రిత 528, యు.అనన్య, పి.వినయ్ 524, వి.ఆశ్రిత 511 శాలువాతో ఏసిపి రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు మాజీ డైరెక్టర్ జక్కుల దామోదర్ రావు, పాఠశాల కరస్పాండెంట్ పాశం ఓదెల యాదవ్, ప్రిన్సిపాల్ ఆర్.రవీందర్ రావు, ఉపాధ్యాయులు సుహాసిని, సునీత తదితరులు పాల్గొన్నారు.

# నీళ్లు లేకుండా వరి

హైదరాబాద్, మే 8 వరి సాగులో హైదరాబాద్ శాస్త్రవేత్తలు అద్భుతం చేశారు. కరువును తట్టుకుని అధిక దిగుబడినిచ్చే వంగడాలను సృష్టించారు. ధన్ 100 వరి రకం 30శాతం అధిక దిగుబడినిస్తుందని రాజేంద్రనగర్ ఐఐఆర్ఆర్ తెలిపింది. ఈ పూసా రైస్ డీఎస్టీ1 గా చెప్పుకునే వరివంగడం కరువు, చౌడును తట్టుకుని నిలబడుతుంది. అన్నింటికంటే ఇది 20 రోజులు ముందే చేతికొస్తుందని, ఇది రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని వెల్లడించారు. ఈ మేరకు క్రిస్పర్?కాస్9 అనే జీనోమ్?ఎడిటింగ్ సాంకేతికతతో అభివృద్ధి చేసిన రెండు వరి వంగడాలను కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆవిష్కరించారు. ఇది ప్రపంచంలోనే తొలి జన్యు సవరణ వరి రకంగా పేర్కొన్నారు. వాతావరణ మార్పులు, భూతాపం తట్టుకుని అధిక దిగుబడిని ఇస్తుందని చెప్పారు. 'దేశంలో ప్రజాదరణ పొందిన సాంబ మసూరి వంగడానికి జన్యుసవరణ చేసి ధన్ 100 (కమల)' రకాన్ని అభివృద్ధి చేశాం. 'క్రిస్పర్'ను వినియోగించి సాంబ మసూరిలోని సైటోకినిన్ ఆక్సిడేస్ జన్యువుకు సవరణ చేశాం. సుమారు 3 ఏళ్లు పట్టింది. 2 ఏళ్లు వివిధ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరీక్షలు చేశాం. ప్రస్తుతం మావద్ద ఈ రకానికి సంబంధించి మూల విత్తనాలు ఉన్నాయి. విత్తనాల విడుదలకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నాం. 19 శాతం పెరుగుదలతోపాటు 20 రోజుల ముందే పరిపక్వతకు వచ్చింది. ఈ వరి బలమైన కాండాలను కలిగివుండటంతో కరువును తట్టుకుని నిలబడుతుంది' అని డాక్టర్ సతేంద్ర కుమార్ మంగ్రౌతియా స్పష్టం చేశారు.

# సరస్వతి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు



కరీంనగర్, మే 8 తెలంగాణలోని భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవహించే "అంతర్వాహిని" సరస్వతీ నదీ పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు.అత్యంత పవిత్రమైన ఈ త్రివేణి సంగమ స్నానానికి లక్షల మంది భక్తులు రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వస్తారని తెలిపారు. సరస్వతీ నది పుష్కరాలు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించినప్పటి నుంచి 12 రోజుల పాటు ఆచరిస్తారని, తెలంగాణ ఏర్పడిన వచ్చిన తొలి పుష్కరాలని అన్నారు. 2025 మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలో పుష్కరకాలం ప్రారంభమవుతాయని, అప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని చెప్పారు. మరుసటి రోజు సూర్యోదయం నుంచి పుష్కర పుణ్యస్నానాలు ఆచరించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. సరస్వతి పుష్కరాల కోసం ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్ల వివరాలు భక్తులకు సమగ్రంగా తెలిపేందుకు కాళేశ్వరం సరస్వతి పుష్కరాల వెబ్‌పోర్టల్, మొబైల్ యాప్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల ప్రారంభించారు. సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులు, యాత్రికులకు సంబంధించిన వివరాలు తెలిపేందుకు వాటిని ప్రారంభించినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు. 'సరస్వతీ పుష్కరాలు' పండుగకు స్నాన ఘాట్ల విస్తరణతో సహా వివిధ అభివృద్ధి పనులను విస్తృతంగా చేపట్టినట్టు ఇరువురు మంత్రులు తెలిపారు. కొన్ని చిన్న చిన్న పనులు పెండింగ్‌లో ఉన్నాయని... అవి కూడా పుష్కరాలు ప్రారంభమయ్యేలోపు అయిపోతాయని అధికారులకు మంత్రులు నివేదించారు. ఈ పుష్కరాలు విజయవంతం నిర్వహించేందుకు తమ ప్రభుత్వం చాలా క్రియాశీలకంగా పని చేస్తుందన్నారు మంత్రి. సమ్మక్క సారక్క జాతర, కొమురవెల్లి కల్యాణం, భద్రాచలం కల్యాణం మాదిరి ఈ పుష్కరాలు కూడా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తాము సంకల్పిస్తున్నట్టు చెప్పారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. చలువ పందిళ్లు, టెంట్‌లు, శాశ్వత మరుగుదొడ్లు ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు వివరించారు. కాళేశ్వరానికి సంబంధించిన వివరాలన్నీ ఆయా వెబ్ సైట్, యాప్ ద్వారా తెలియజేయాలన్నారు. ఆర్టీసీ బస్సులను అవసరానికి అనుగుణంగా నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు మంత్రులు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక అమలు చేసిన ఉచిత బస్సు పథకం ద్వారా దేవాదాయ శాఖకు లాభం చేకూరినట్టు మంత్రి కొండా తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వస్తున్నట్టు మంత్రి కొండా సురేఖ చెప్పారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని మంత్రి సురేఖ సూచించారు. 'ఉత్తరాన ప్రయాగ వద్ద, దక్షిణ భారతంలో కేవలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో మాత్రమే సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని మంత్రి కొండా తెలిపారు. పవిత్ర సరస్వతీ పుష్కర స్నానం చేసిన వారికి సమస్త పాపములు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వాసిస్తారని ఆమె తెలిపారు.సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు ఒక పీఠాధిపతి ఈ పుష్కర స్నానం చేయనున్నట్టు మంత్రి కొండా తెలిపారు. పుష్కర ప్రారంభం మే 15, 16వ తేదీన శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠం, రంగంపేట, మెదక్ నుంచి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి పాల్గొని సరస్వతి పుష్కరాలు ప్రారంభిస్తారన్నారు.

# అడ్డంగా బుక్ చేస్తున్న షీ టీమ్స్...



హైదరాబాద్, మే 8, దేశంలో ఎన్ని కఠిన చట్టాలు అమలు చేస్తున్నా లైంగిక వేధింపులు ఆగట్లేదు. 90శాతం మహిళలపైనే కామాంధులు లైంగిక దాడికి పాల్పడుతున్నారు. పసి పిల్లల నుంచి ముసలమ్మలదాకా వయసుతో సంబంధం లేకుండా అత్యాచారాలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా నగరాల్లో డేటింగ్, లివింగ్ రిలేషన్ పేరిట దారుణాలు జరుగుతున్నాయి. తాజాగా బయటపడిన కొన్ని ఘటనలపై షీ టీమ్స్ ప్రత్యేక దృష్టిపెట్టాయి. 100 మందికిపైగా నిందితులను పక్కా ఆధారాలతో పట్టుకుని శిక్షలు విధిస్తున్నాయి.

నగ్న వీడియోలు తీసి బ్లాక్ మెయిల్..హైదరాబాద్‌లో ఓ వ్యక్తికి ఫేస్ బుక్ లో పరిచమైన మహిళతో అక్రమ సంబంధం కుదిరింది. దీంతో ఆమెను ఓయో రూమ్ కు తీసుకెళ్లి, నమ్మించి నగ్నంగా ఉన్నప్పుడు వీడియోలు చిత్రీకరించాడు. ఆ తర్వాత ఆమె నుంచి డబ్బులు డిమాండ్ చేయడంతోపాటు తనకు కావాల్సినప్పుడు రావాలని బెదిరించాడు. మరింతమంది స్త్రీలను శృంగారంలో కోసం పపించాలని వేధించాడు. దీంతో వెంటనే ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా.. షీ?టీమ్స్ బృందాలు అరెస్ట్ చేసినట్లు డీసీపీ డాక్టర్ ఎన్‌జేపీ లావణ్య తెలిపారు. నిదింతుడికి 3 రోజుల జైలు శిక్ష వేశారు.

పోలీసులకే షాక్ ఇచ్చిన యువతి..:ఇలాంటిదే మరో ఘటన వెలుగులోకి వచ్చింది. బేగంపేటకు చెందిన ఓ యువతి తన ఫ్రెండ్స్ తో కలిసి పార్టీ చేసుకుంది. అయితే ఇదంతా రహస్యంగా వీడియో తీసిన పక్క ఇంట్లో ఉండే యువకుడు.. ఆమెను బ్లాక్ మెయిల్ చేశాడు. తనతో పడుకోవాలంటూ వేధించాడు. బాధితురాలి ఫిర్యాదు చేయడంతో షీ?టీమ్స్ నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా 4 రోజుల జైలు శిక్ష విధించింది న్యాయస్థానం. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ దగ్గర ఉండే ఓ యువతి గుర్తు తెలియని వ్యక్తి లైంగిక దాడి చేశాడంటూ ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. కానీ విచారణలో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. పోలీసులనే టార్గెట్‌చేసిన యువతి వారి ఫోన్లు తీసుకుని అశ్లీల చిత్రాలను తన నెంబర్‌కు పంపించుకుంది. ఆ తర్వాత పోలీసులనే బెదిరించగా ఆమెపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.

చెత్త బండి డ్రైవర్ పిచ్చి చూపులు..: హైదరాబాద్‌లో ఇది అత్యంత దారుణమైన కేసు. ఇంటి చెత్త సేకరించే ఆటో డ్రైవర్ ఓ మహిళను లైగికంగా వేధించాడు. అసభ్యంగా మాట్లాడటం, ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో బాధితురాలు షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేసింది. డెకాయ్ ఆపరేషన్ చేసిన అధికారులు అతన్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా 4 రోజుల జైలు శిక్ష వేసింది. మరో కేసులో ప్రేమ పేరుతో బాలికను ట్రాప్ చేసిన దుర్మార్గుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్, మాదన్నపేట, ఛత్రినాకలో బాలికలను వేధిస్తున్న గ్యాంగ్‌ను అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ ఇచ్చారు. మరోచోట పెళ్లి చేసుకుంటానని నమ్మించి, కోరిక తీరగానే మొహం చాటేసిన యువకుడిపై షీ?టీమ్స్ పోక్సో కేసు నమోదు చేయించాయి. ఇదిలా ఉంటే.. బహిరంగ ప్రదేశాల్లో యువతులు, మహిళలను టార్చర్ చేస్తున్న 49 మంది పోకిరీలను షీ?టీమ్స్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నాయి.

తియ్యటి మాటలు నమ్మొద్దు..: ఈ సందర్భంగా ప్రజలు, మహిళలకు పోలీసులు కీలక సూచనలు చేశారు. 'సోషల్ మీడియా పరిచయాలతో అప్రమత్తంగా ఉండండి. అపరిచితుల తియ్యటి మాటల్ని నమ్మకండి. మంచిగా మాట్లాడుతున్నారు కదా అని వ్యక్తిగత వివరాలు, ఫోటోలు షేర్ చేసుకోకండి. ఎవరైనా సోషల్‌మీడియాలో వేధింపులకు గురిచేస్తే తక్షణమే పోలీసులను ఆశ్రయించండి. మీ గోప్యతకు భంగం వాటిల్లకుండా పరిష్కారం లభిస్తుంది' అని పోస్ట్ పెట్టారు.

# నిస్సహాయితా... నిజాయితా...

హైదరాబాద్, మే 8,: తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి బహిరంగంగా చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందని, అప్పుల భారం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన చేసిన ప్రకటనలు నిజాయతీగా చెప్పే ప్రయత్నమా లేక నిస్సహాయతను బహిర్గతం చేసే చర్యనా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నాయకుడు సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని, ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపాలని భావించే సమాజంలో, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు రాష్ట్ర ఇమేజ్‌ను, కాంగ్రెస్ పార్టీ అవకాశాలను ఎలా ప్రభావితం చేస్తాయన్నది కీలక చర్చ.రేవంత్ రెడ్డి పదే పదే రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం వదిలిన అప్పుల భారంతో సమస్యలు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. ఈ వ్యాఖ్యలను కొందరు నిజాయతీగా, బహిరంగంగా సత్యాన్ని చెప్పే ప్రయత్నంగా చూస్తుండగా, మరికొందరు ఇది రాజకీయంగా తప్పుడు సంకేతాలను పంపుతుందని విమర్శిస్తున్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్థిక సంక్షోభాన్ని బహిరంగంగా ప్రకటించడం వల్ల ప్రజల్లో ఆందోళన పెరుగుతుందని, పెట్టుబడిదారులు రాష్ట్రంపై విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. అయితే, రేవంత్ రెడ్డి ఈ ప్రకటనల ద్వారా గత ప్రభుత్వ వైఫల్యాలను హైలైట్ చేసి, ప్రజలకు వాస్తవ పరిస్థితిని వివరించాలని భావిస్తున్నట్లు కూడా కనిపిస్తోంది.పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలతో సహా అనేక హామీలు ప్రజల్లో భారీ ఆశలను రేకెత్తించాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత, ఉచిత బస్సు పథకం, రైతు రుణమాఫీ వంటి కొన్ని హామీలను అమలు చేసినప్పటికీ, ఇతర హామీల అమలు విషయంలో ఆలస్యం జరుగుతోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దీనికి కారణమని రేవంత్ రెడ్డి చెబుతున్నారు. కానీ, సామాన్య ప్రజలకు ఖజానా స్థితితో సంబంధం లేకుండా, హామీలు అమలు కావాలనే ఆశ ఉంటుంది. ఈ నేపథ్యంలో, ఆర్థిక సంక్షోభం గురించి మాట్లాడటం వల్ల ప్రజల్లో నిరాశ పెరిగే అవకాశం ఉందని విమర్శకులు అంటున్నారు.రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల గురించి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆర్టీసీ ఉద్యోగులు, ఇతర సర్కారీ ఉద్యోగుల ఆందోళనలను మరింత తీవ్రతరం చేశాయి. వేతనాలు, బకాయిల చెల్లింపు విషయంలో ఆలస్యం కారణంగా ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె బాట పట్టే ఆలోచనలో ఉన్నారు. ఖజానాలో డబ్బులు లేవని ముఖ్యమంత్రి చెప్పడం వల్ల ఈ ఆందోళనలు తగ్గుతాయా లేక మరింత ఉధృతమవుతాయా అన్నది ప్రశ్న. ఉద్యోగుల సమస్యలను సామరస్యంగా పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సందర్భంలో, రేవంత్ రెడ్డి నాయకత్వ శైలి, సమస్యలను ఎదుర్కొనే విధానం తీవ్ర పరీక్షకు గురవుతోంది.కేంద్ర మంత్రులు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా మరింత వివాదాస్పదమయ్యాయి. ఈ ప్రకటనలు ఒకవైపు కేంద్రంతో సంబంధాల్లో ఒడిదొడుకులను సూచిస్తుండగా, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం బలహీనంగా కనిపించేలా చేస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి. కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టుల అనుమతులు సాధించడంలో రేవంత్ రెడ్డి ఎదుర్కొంటున్న సవాళ్లు నిజమైనవే అయినప్పటికీ, ఈ విషయాన్ని బహిరంగంగా చెప్పడం వల్ల ఆయన ఇమేజ్‌పై ప్రభావం పడుతోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలోనూ చర్చకు దారితీసే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఆయన నిజాయతీగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు వంటి నాయకులు సమర్థిస్తున్నప్పటికీ, పార్టీలోని అందరూ ఈ విధానాన్ని సమర్థించే అవకాశం తక్కువ. రాష్ట్ర ఆర్థిక సంక్షోభాన్ని బహిరంగంగా చర్చించడం వల్ల ప్రతిపక్షాలకు రాజకీయ ఆయుధం దొరికినట్లయిందని, ఇది కాంగ్రెస్ రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపవచ్చని అంటున్నారు. ఈ పరిస్థితిలో, రేవంత్ రెడ్డి తన నాయకత్వ శైలిని సమతుల్యం చేసుకోవడం, సమస్యలను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనే విధంగా వ్యవహరించడం కీలకం.

# గ్రామాల్లో ఎన్నికల హడావిడి

హైదరాబాద్, మే 8, తెలంగాణలో ఏడాదిగా ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న గ్రామ పంచాయితీలు, మండల పరిషత్‌లకు త్వరలో ఎన్నికలు జరగనున్నాయా? అంటే అవుననే సమాధానమే ప్రభుత్వ వర్గాల నుండి వినిపిస్తోంది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు ఆలస్యం కావడంతో త్వరలోనే ఈ ప్రక్రియను పూర్తిచేసి గ్రామాల్లో పాలకవర్గాలను ఏర్పాటుచేయాలని సర్కార్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో స్థానిక సంస్థలకు పాలకవర్గాలు లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటుబడుతోంది. ఏడాదికాలంగా గ్రామ పంచాయితీల్లో ప్రత్యేక అధికారుల పాలన సాగుతోంది... అధికారంలోకి వచ్చింది మొదలు రేపు మాపు అంటూనే ఎన్నికలను వాయిదా వేస్తూ వస్తోంది కాంగ్రెస్ సర్కార్. అయితే మరో రెండునెలల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయితీలు, మండల పరిషత్ లకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి సిద్దమైందంటూ ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే తెలంగాణలో కులగణన చేపట్టిన విషయం తెలిసిందే. ఈ డేటా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని ప్రభుత్వం భావిస్తోంది. కానీ ఈ రిజర్వేషన్ల అంశం పెండింగ్ లో ఉండటంవల్లే ఎన్నికలు ఆలస్యం అవుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై స్పష్టత రాగానే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉన్నట్లు సమాచారం. జూలైలో పంచాయితీ ఎన్నికలు నిర్వహించేందుకు దిశగా ప్రభుత్వం పావులు కదుపుతున్నట్లు రాజకీయ వర్గాల సమాచారం.ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయితీ ఎన్నికలకు సిద్దమయ్యింది. బ్యాలెట్ బాక్సులను సమకూర్చుకుంది. ప్రభుత్వం నుండి ఆదేశాలు వెలువడగానే షెడ్యూల్ విడుదలచేసి నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. జూన్ చివర్లో లేదంటే జూలై ఆరంభంలో పంచాయితీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు కొద్దిరోజుల వ్యవధిలోనే నిర్వహించాలని రేవంత్ సర్కార్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. పంచాయితీ ఎన్నికలను ఒకే విడతలో నిర్వహించి కేవలం 15-20 రోజుల్లో ఈ ప్రాసెస్ ను పూర్తిచేయాలని... మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను కూడా ఇలాగే తక్కువ సమయంలో పూర్తిచేయాలన్నది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. ఇలా ఒకే విడతలో ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలను ఈసి పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అంతా ఓకే అయితే జూలైలో గ్రామాల్లో ఎన్నికల హడావిడి మొదలుకానుంది. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు.. ఇక తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం బిల్లును ఆమోదించింది. ఈ బిల్లు ఆమోదం పొందితే.. తెలంగాణలో మొత్తం రిజర్వేషన్లు 67 శాతానికి చేరుతాయి ఇది సుప్రీంకోర్టు నిర్దేశించిన 50 శాతం పరిమితిని దాటుతుంది. అయితే ఈ బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతోంది, తద్వారా న్యాయ సమీక్ష నుండి రక్షణ పొందే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ బిల్లు ప్రస్తుతం గవర్నర్ ఆమోదం కోసం ఎదురుచూస్తోంది. ఈ బిల్లు ఆమోదం పొందిన తర్వాత తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ బిల్లు ఆమోదం పొందితే, తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పెరుగుతుంది.తెలంగాణ రాష్ట్రంలోని 540 మండలాల పరిధిలో ఉన్న 12,966 గ్రామాలకు సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయి. అలాగే, 1,14,620 వార్డులకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించిన జాబితాను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘానికి అందజేసింది. గత ఎన్నికల్లో 535 మండలాల్లోని 12,732 గ్రామాల్లో 1,13,152 వార్డులకు ఎన్నికలు జరిగాయి. ఈసారి అదనంగా 5 మండలాలు, 234 గ్రామాలు, 1,468 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు.

# పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన

కొడిమ్యాల, జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని చెప్యాల గ్రామం లో పోలీస్ కళాబృందం వారు సైబర్ నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాలు , మరియు ట్రాఫిక్ నియమాలు, మూఢ నమ్మకాలు గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, మరియు షీ టీం పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.కార్యక్రమం భాగంగా ఎస్ఐ సందీప్ గారు మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామస్థులను కోరారు.తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు.గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామాలుగ చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రాలు తత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ సందీప్ పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అసాంఘిక, చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న వ్యక్తులే లక్ష్యంగా "ఆపరేషన్ చబుత్రా"

**గోదావరిఖని 1 టౌన్ పోలీసుల అధ్వర్యం లో అర్ధరాత్రి ముమ్మర తనిఖీలు.**

గోదావరిఖని :రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్ ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ గారి పర్యవేక్షణ లో ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో ఆపరేషన్ చబుత్రా ను నిర్వహించారు. పోలీస్ అధికారులు సిబ్బంది తో కలిసి బైక్ పై పెట్రోలింగ్ చేస్తూ రాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లు, వీధులు, రోడ్ల పై గుంపులుగా జులాయిగా తిరుగుతూ ప్రజలను ఇబ్బందిలకు గురిచేస్తూ, మద్యం సేవించి రోడ్లపై ద్విచక్ర వాహనాలతో తిరుగుతున్న యువకులను, అనుమానస్పదంగా తిరుగుతున్న వారిని ఉన్న 60 మంది యువకులను, 29 బైక్ లు, 01, కారు అదుపులోకి తీసుకోవడం జరిగింది. పట్టుబడిన వారికీ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది, పట్టుబడిన వారిపై ఇ - పెట్టి కేసు నమోదు చేసి, కౌన్సిలింగ్ నిర్వహించి భవిష్యత్తు మరల పట్టుబడినచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి మాట్లాడుతూ...ఆ కారణంగా ఎలాంటి పని లేకుండా అవసరమైతే తప్ప అర్ధరాత్రి దాటిన తర్వాత ఎవరు కూడా వీధుల్లో తిరిగరాదని తెలిపినారు.రాత్రి10గంటల తర్వాత ఎవరైనా యువకులు రోడ్లపై విన్యాసాలు చేస్తూ, గుంపులుగాకనబడితేవారినిఅరెస్ట్ చేసివాహనాలను సీజ్ చేస్తావ ఎన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండి రాత్రి వేళలో ఆ కారణంగాబయటికి వెళ్లకుండా చూడాలని తెలపడం జరిగింది.యువత ఏలాంటి చెడు మార్గాలకు వెళ్లకుండా తమ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు.

# సురేపల్లి సుజాతను అరెస్టు చేయాలి

కరీంనగర్ ఆపరేషన్ సిందూర్ పై అనుచిత పోస్ట్ పెట్టిన శతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సురేపల్లి సుజాతను సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీ అధికారులకు బీజేపీ నేతలు పిర్యాదు చేసారు. దేశ భద్రతను, ఆర్మీనీ కించపరుస్తూ సోషల్ మీడియాలో సురేపల్లి సుజాత పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. ఆమెను తక్షణమే సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలని బీజేపీ మహిళ నేతల ఆందోళన. శతవాహన యూనివర్సిటీ ముందు దిష్టి బొమ్మ దగ్ధం చేసారు. ..

# అమ్మో.. చిరుత



కర్నూలు, మే 8, నంద్యాల జిల్లాలోని నల్లమల్ల ఫారెస్ట్ సమీపంలోని ప్రాంతాల ప్రజలు భయంతో వణికిపోతున్నారు. పశువులపై పెద్ద పులులు, చిరుతల దాడులతో రైతులు విలవిలలాడుతున్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో ఆవులు మృత్యువాత పడడంతో.. పొలాల వద్ద పశువులు ఉన్న రైతులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఎప్పుడు ఎటువైపు నుంచి క్రూరమృగం వచ్చి దాడి చేస్తుందోననే భయంలో బతుకుతున్నారు. వెలుగోడు పట్టణ శివారులోని ప్రజలు వరుస పెద్దపులి దాడులతో బెంబేలెత్తుతున్నారు. తెల్లవారుజామున ఓ ఆవుల మందపై దాడి చేసిన పెద్దపులి లేగదూడను చంపగా..మంగళవారం తెల్లవారుజామున మద్రాస్ కాల్వ సమీపంలో ఆవుల మందపై దాడి చేసి అదే రైతుకు చెందిన మరో దూడను చంపితింది.వరుసగా రెండు రోజులు సేవానాయక్ అనే ఒకే రైతుకు చెందిన ఆవుల మందపై పెద్ద పులి దాడి చేయడం స్థానిక రైతులను కలవరపెడుతోంది. అయితే తన పొలం వద్ద కట్టేసిన పశువులపై సోమవారం తెల్లవారుజామున పెద్దపులి దాడి చేసింది. ఈ పులి దాడిలో ఒక ఆవు చనిపోయింది. అయితే ఆ ప్రాంతాంలో పెద్దపులి సంచరిస్తోందని గ్రహించిన రైతులు తమ పశువులను మరో ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ వేరే రైతు పొలంలో వాటినికి కట్టేశారు. అయితే ప్లేస్ మారుస్తే పులి రాదనుకున్నారు. కానీ మంగళవారం తెల్లవారుజామున అక్కడికి కూడా వచ్చిన పులి అదే రైతుకు చెందిన ఆవుల మందపై దాడి చేసి మరో లేగదూడను చంపేసింది. పులిని చూసి రైతులు కేకలు వేయడంతో అది అక్కడి నుంచి పారిపోయింది. అయితే పులి దాడి చేస్తున్న సమయంలో చూసిన రైతులు దాన్ని తమ సెల్‌ఫోన్లలో రికార్డ్ చేశారు.ఇదే విషయంపై స్థానిక రైతులు అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. పులుల, చిరుతల భారీ నుంచి తమను రక్షించాలని వేడుకుంటున్నారు. ఇక చిరుత, పెద్దపులి సంచారంతో అప్రమత్తమైన అధికారులు, స్థానిక రైతులు ఎవరూ ఒంటరిగా బయటకు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో పొలాల వద్ద ఉండకూడదని.. గుంపులుగానే ప్రజలు భయటకెళ్లాలని సూచించారు.

# జూన్ నుంచి కొత్త రేషన్ కార్డులు




విజయవాడ, మే 8 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తకార్డులు, ఉన్న కార్డుల్లో మార్పులు చేర్పులపై కదలిక మొదలైంది. నూతన రైస్ కార్డుల జారీ, మార్పులు చేర్పులకు సంబందించి మొత్తం ఆరు రకాల సేవలు బుధవారం నుంచి ప్రారంభం అవుతాయి. ఈ మేరకు రాష్ట్ర ఆహార పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక ప్రకటన జారీ చేశారు.కొత్త రైస్ కార్డుల జారీ, కార్డుల విభజన, చిరునామా మార్పు, సభ్యులను చేర్చడం, ఉన్న వారిని తొలగించడం, కార్డులను సరెండర్ చేయడం ఇలా ఆరు రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి. గ్రామ, వార్డు సచివాలయాల్లో నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. వారం రోజుల తుదుపరి వాట్సాప్ గవర్నెన్సు ద్వారా కూడా ఈ సేవలను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించనున్నారు. జూన్ మాసంలో స్మార్టు కార్డుల రూపంలో నూతన రైస్ కార్డుల జారీకి సన్నాహాలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర సచివాలయం నాల్గోబ్లాక్ ప్రచార విభాగంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ 2024 ఎన్నికల వల్ల నూతన కార్డుల జారీని నిలిపేశారని చెప్పారు. ఆ తర్వాత ఈకేవైసీ తప్పని సరిగా నమోదు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాల కారణంగా కొత్త కార్డుల జారీ ఆలస్యమైందన్నారు. ఇప్పటి వరకు 94.4 శాతం మేర ఈకేవైసీ ప్రక్రియ పూర్తైంది. అందుకే నూతన రైస్ కార్డుల జారీకి అవకాశం కల్పించామన్నారు. రాష్ట్రంలో మొత్తం 1,46,21,223 రైస్ కార్డులు ఉన్నాయి. ఈ కార్డుల ద్వారా దాదాపు 4,24,59,028 మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఐదు సంవత్సరాల్లోపు పిల్లలకు, 80 సంవత్సరాలు పైబడిన వారికి ఈకేవైసీ చేయాల్సిన అవసరం లేదనే వెసులుబాటు కల్పించామని వివరించారు. దీని వల్ల దాదాపు 6,45,765 మంది దూరంగా ఉన్నారని తెలిపారు. అదే విధంగా ఇప్పటికే 3,94,08,070 మంది తమ రైస్ కార్డులో మార్పులు చేర్పుల కోసం నమోదు చేసుకున్నారు. ఈ ఏడాది జూన్ మాసంలో క్యూఆర్ కోడ్‌తో స్మార్టు రైస్ కార్డులు జారీ చేస్తారు. ఆ కార్డులపై కుటుంబ సభ్యుల వివరాలన్నీ ఉంటాయి. ఆ కార్డును స్కాన్ చేయగానే అన్ని వివరాలు కనిపిస్తాయి. డేటా బేస్‌కి ఈ కార్డును లింక్ చేయడం వల్ల సిస్టమ్‌లో ఆటోమేటిక్‌గా అప్డేట్ అవుతుంది.

# జగన్ వ్యక్తిగత కార్యదర్శి

## సాక్షి ఎడిటర్ నివాసాల్లో సిట్ సోదాలు

విజయవాడ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పర్సనల్ సెక్రెటరీ నాగేశ్వర రెడ్డి, సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంట్లో సిట్ సోదాలు జరిపింది. గురువారం ఉదయం 7 గంటల నుంచి 11.30 వరకు జరిగిన సోదాలు చేసింది. మరో?వైపు. లిక్కర్ స్కాం కేసు నిందితులు ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్పల కోసం పోలీసుల గాలింపు కొనసాగుతోంది.బుధవారం నాడు లిక్కర్ స్కాం కేసులో ధనుంజయ్ రెడ్డి కృష్ణమోహన్ రెడ్డి గోవిందప్ప ల బెయిల్ పిటిషన్ ను హైకోర్టు డిస్మిస్ చేసింది. బెయిల్ డిస్మిస్ చేయడంతో పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు.

# నియోజకవర్గాల్లో నేతలను నిలబెట్టుకోవడం ఎలా..

విజయవాడ, మే 8, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు క్యాడర్ ను రక్షించుకోవడం కంటే లీడర్లను కాపాడుకోవడం పెద్ద టాస్క్ గా మారింది. గత ప్రభుత్వ హయాంలో తాను అనుసరించిన పద్ధతులు ఇప్పుడు తనకే బెడిసి కొడతాయని ఊహించలేదు. వైసీపీ అధికారంలో ఉండగా కన్నూమిన్నూ కానరాకుండా అక్రమ కేసులు బనాయించారు. కోడెల శివప్రసాద్ మరణం నుంచి అన్ని రకాలుగా జగన్ పార్టీ నేతలను ఇబ్బంది పెట్టారు. అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ధూళిపాళ్ల నరేంద్ర, దేవినేని ఉమతో పాటు చంద్రబాబు నాయుడును కూడా అరెస్ట్ చేసి జైలులో పడేశారు. అప్పట్లో ఆ కాసేపు ఆనందం అనుభవించినా దాని ఫలితం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్పష్టంగా తెలుస్తుండటంతో కొంత ఇబ్బంది పడుతున్నారు. కీలక నేతలందరిపై వరసగా కేసులు నమోదవుతున్నాయి. ఇప్పటికే వల్లభనేని వంశీని అరెస్ట్ చేశారు. పోసాని కృష్ణమురళి, నందిగం సురేష్, జోగి రమేష్ లు అరెస్ట్ అయి జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చారు. ఇంకా లైన్ లో కాకాణి గోవర్ధన్ రెడ్డి ఉన్నారు. వీరితో పాటు క్యూలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్ది రెడ్డి మిథున్ రెడ్డి తో పాటు ఆర్కే రోజా, తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి ఇలా వరసగా నేతలపై కేసులు నమోదవుతున్నాయి. కాకాణి గోవర్ధన్ రెడ్డి, తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిలు అయితే పోలీసులకు దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నారు. మద్యం కేసులో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మెడపై కత్తి వేలాడుతుంది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భూ ఆక్రమణ కేసులు నమోదువుతున్నాయి. పేర్ని నానిపై కేసు నమోదయినా ఆయన జైలుకు వెళ్లకుండా ముందస్తు బెయిల్ తెచ్చుకు?నారు. ఈ నేపథ్యంలో మిగిలిన నేతలు చాలా వరకూ మౌనంగానే ఉంటున్నారు. మరో నాలుగేళు కూటమి ప్రభుత్వం కేసులను తట్టుకోవడం కష్టమని భావించి నియోజకవర్గాలకు దూరంగానే ఉంటున్నారు. వీరంతా హైదరాబాద్ లోనే ఎక్కువగా మకాం పెట్టారు. కొందరు బెంగళూరుకు వెళ్లి తమ వ్యాపారాలు చూసుకుంటున్నారు. ఇక సజ్జల రామకృష్ణారెడ్డి వంటి నేతలపై కూడా భూకబ్జాల ఆరోపణలు రావడంతో ఎప్పుడైనా అదుపులోకి తీసుకునే అవకాశముందంటున్నారు. అయితే కొన్ని కేసుల్లో సజ్జల ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. ఇంకా గత వైసీపీ ప్రభుత్వంలో రెచ్చిపోయిన వారిని ఎవరినీ వదలకుండా కేసులు పెడుతుండటంతో ఆ ప్రభావం మామూలు నేతలపై కూడా పడింది. . ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నా నేతలు అందుబాటులో ఉండటం లేదు. క్యాడర్ కు సరైన డైరెక్షన్ చేసేవారు కూడా నియోజకవర్గంలో కరువయ్యారు.



దీంతో వైసీపీ కీలకమైన నియోజకవర్గాల్లోనూ బలహీనంగా మారింది. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులు నష్టపోయినా వారిని ఓదార్చేందుకు ఒకరిద్దరు నేతలు మినహా ఎవరూ పెద్దగా రియాక్ట్ కాకపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుంది. ముఖ్యంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో వైసీపీ మరింతగా వీక్ అవుతుంది. ఈ పరిస్థితుల్లో తాను బయటకు వస్తే తప్ప నేతలు సెట్ అయ్యే పరిస్థితి లేదు. కానీ తాను జిల్లాల పర్యటన చేసేందుకు ఇంకా జగన్ సమయం తీసుకుంటున్నారు. దీంతో నేతలను దారిలో పెట్టడం జగన్ కు పెద్ద టాస్క్ గా మారింది. మరి చివరకు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది చూడాల్సి ఉంది.

# ఉపాధి హామీపై తెలుగు రాష్ట్రాలు కీలక నిర్ణయాలు

విజయవాడ, మే 8 ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకం శ్రామికుల పరిహారం, సిబ్బంది వేతనాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. ఏపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న శ్రామికులు పనిప్రదేశాల్లో చనిపోతే వారికి చెల్లించే ఎక్స్ గ్రేషియాను రూ.50 వేల నుంచి రూ.2 లక్షలకు పెంచింది. ఈ మేరకు ఏపీ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీచేసింది.పని ప్రదేశాల్లో గాయపడి శాశ్వత వైకల్యం చెందితే పరిహారాన్ని రూ.1 లక్షకు పెంచారు. గాయపడటం ద్వారా పూర్తిగా మంచానపడితే రూ.2 లక్షల పరిహారం అందిస్తారు. పని ప్రదేశాల్లో 'ఆరేళ్ల లోపు పిల్లలు గాయపడి వికలాంగులైతే పరిహారం రూ. లక్షకు పెంచుతూ సవరణ జీవో జారీ చేశారు.తెలంగాణలో ఉపాధి హామీ పథకం సిబ్బందికి పెండింగ్ లో ఉన్న వేతనాలపై ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నాలుగు నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏపీవోలతో సహా మొత్తం 3,200 మందికి ప్రభుత్వం తీపికబురు చెప్పింది.తెలంగాణ ప్రభుత్వం ఉపాధి హామీ సిబ్బంది వేతనాలు రూ.62 కోట్లు విడుదల చేసింది. ఈ నిధుల ద్వారా పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వేతనాలను చెల్లించనున్నారు.నాలుగు నెలలకు ఇబ్బందులు పడుతున్న సిబ్బందికి వేతనాలు చెల్లింపు ఊరటనిచ్చింది. ఉపాధి హామీ పథకం సమర్థవంతంగా అమలు చేయాలంటే సిబ్బందికి సకాలంలో వేతనాల చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని గత కొద్ది రోజులుగా ఉపాధి హామీ సిబ్బంది నిరసనకు దిగారు. దీనిపై స్పందించిన తెలంగాణ సర్కార్ ఇవాళ నాలుగు నెలల పెండింగ్ బకాయిలను విడుదల చేసింది.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలుచేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ స్థాయిలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం రాష్ట్రస్థాయిలోనే విజిలెన్స్ కమిటీలు ఉన్నాయి. తొలిసారి గ్రామస్థాయిలో ఈ కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఇటీవల కలెక్టర్లను ఆదేశించింది. ఈ మేరకు కలెక్టర్లు ఉత్తర్వులు జారీచేశారుఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ నివేదికలపై సమీక్ష జరిపి అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. ఉపాధి పనుల్లో పలుచోట్ల నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించిన కేంద్ర ప్రభుత్వం, ఈ ఆర్థిక సంవత్సరం పనిదినాల సంఖ్యను 6.5 కోట్లకు తగ్గించింది. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలుచేసేందుకు గ్రామస్థాయి నిఘా కమిటీల ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఒక్కో గ్రామస్థాయి కమిటీలో 5గురు చొప్పున ప్రభుత్వ సిబ్బంది సభ్యులుగా ఉంటారు. పొరుగు గ్రామాల్లోని వారినే ఈ కమిటీలో సభ్యులుగా నియమిస్తారు. ఈ కమిటీలు వారానికి ఒకసారి ఉపాధి హామీ పనులను పరిశీలించి, పనుల మంజూరు, కూలీల హాజరు, చెల్లింపులపై ఆరా తీస్తారు. ఈ వివరాలను మండల పరిషత్ అధికారులకు పంపిస్తారు. మండల అధికారులు జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపుతారు. అవకతవకలు జరిగితే కలెక్టర్లు చర్యలు తీసుకుంటారు.

# మే 20నుంచి మున్సిపల్ ఉద్యోగుల సమ్మె

తిరుపతి, మే 8, ఏపీలో మున్సిపల్ కార్మికులు సమ్మెకు సిద్ధమయ్యారు. మే 20 నుంచి సమ్మె చేయనున్నట్లు నోటీసులు ఇచ్చారు. కనీస వేతనం రూ.26 వేలు సహా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ కార్మికుల సంఘం ప్రతినిధులు మంగళవారం పురపాలక శాఖ అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చారు. మరోవైపు గతేడాది కూడా ఏపీలో మున్సిపల్ కార్మికులు సమ్మె చేసిన సంగతి తెలిసిందే. అయితే మంత్రులతో జరిపిన చర్చలు సఫలం కావటంతో అప్పట్లో సమ్మె విరమించారు .ఆంధ్రప్రదేశ్‌లోని మున్సిపల్ కార్మికులు సమ్మెకు సిద్ధమయ్యారు. మే 20వ తేదీ నుంచి ఏపీలో మున్సిపల్ కార్మికులు సమ్మె బాట పట్టనున్నారు. ఇప్పటికే అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చారు. మంగళవారం మున్సిపల్ శాఖ అదనపు డైరెక్టర్ మురళీకృష్ణ గౌడ్‌కు మున్సిపల్ కార్మికుల సంఘం ప్రతినిధులు సమ్మె నోటీసులు ఇచ్చారు. కనీస వేతనాన్ని రూ. 26 వేలకు పెంచడంతో పాటుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు డిమాండ్ చేశారు.ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతనంగా



26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే మున్సిపల్ శాఖలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందిని తొలగిస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో మే 20 నుంచి సమ్మె చేయనున్నట్లు ప్రకటించారు.మరోవైపు 2024లోనూ ఏపీలో మున్సిపల్ కార్మికులు సమ్మె చేసిన సంగతి తెలిసిందే. ఎన్నికలకు ముందు మున్సిపల్ కార్మికులు సమ్మె చేశారు. సమాన పనికి సమాన వేతనం సహా పలు డిమాండ్లను పరిష్కరించాలంటూ అప్పట్లో సమ్మె బాట పట్టారు. అనంతరం ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం కావటంతో సమ్మె విరమించారు. కార్మికుల కొన్ని డిమాండ్లను పరిష్కరించేందుకు అప్పటి వైసీపీ సర్కారు అంగీకరించింది. రూ.15వేల జీతంతో పాటుగా హెల్త్ అలవెన్స్ రూ.6 వేలు కలిపి 21 వేలు ఇచ్చేందుకు అప్పట్లో ప్రభుత్వం అంగీకరించింది.అలాగే జీతం పెంపుదల సమయంలో కనీస వేతనాన్ని 21 వేలుగా పరిగణిస్తామని హామీ ఇచ్చింది. ఇక సమ్మెకాలంలో జీతం, కేసుల ఉపసంహరణకు అప్పట్లో ప్రభుత్వం అంగీకరించింది. అలాగే మున్సిపల్ కార్మికులు ప్రమాదవశాత్తూ చనిపోతే అందించే పరిహారం మొత్తాన్ని కూడా రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షలు పెంచుతామని హామీ ఇస్తారు. దీంతో అప్పట్లో మున్సిపల్ కార్మికులు సమ్మెను విరమించుకున్నారు.అయితే తాజాగా మరోసారి మున్సిపల్ కార్మికులు సమ్మె నోటీసు ఇవ్వటం ప్రాధాన్యం సంతరించుకుంది. కనీస వేతనంగా రూ.26 వేలు ఇవ్వాలనే డిమాండ్‌తో పాటుగా పెండింగ్ అంశాలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ కార్మికుల సంఘం నోటీసులు ఇచ్చింది. మరోవైపు మున్సిపల్ కార్మికులతో చర్చలు జరిపే ఆలోచనలో పురపాలక శాఖ అధికారులు ఉన్నారు. సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు

# విజయవాడలో డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్

విజయవాడ, మే 8, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తోంది. దీనికి సంబంధించిన డీపీఆర్ కోసం సలహా సంస్థల నుంచి దరఖాస్తులు కోరింది. గన్నవరం నుండి పీఎన్‌బీఎస్ వరకు మెట్రో మార్గం నిర్మించనున్నారు. ఈ డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ అందుబాటులోకి వస్తే విజయవాడలో ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తుందని భావిస్తున్నారుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించి మరో ముందడుగు వేసింది. చెన్నై-కోల్‌కతా నేషనల్ హైవే 16పై రద్దీగా ఉండే ప్రాంతంలో.. డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి సిద్ధమైన సంగతి తెలిసిందే. ఈ మేరకు డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌కు సంబంధించి డీపీఆర్ తయారు చేయడానికి ఆంధ్రప్రదేశ్ మెట్రో రైలు కార్పొరేషన్ లిమిటెడ్ సలహా సంస్థల నుంచి కోరింది. నేషనల్ అథారిటీ ఆఫ్ ఇండియాతో కలిసి ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించనుంది. ఈ నెల 14 వరకు బిడ్లు దాఖలు చేయడానికి గడువు ఇచ్చారు.. అదే రోజు సాయంత్రం 3.30 గంటలకు బిడ్లు తెరుస్తారు. మెట్రో రైలు ప్రాజెక్టు కోసం జనరల్ కన్సల్టెంట్‌ను ఎంపిక చేయడానికి కూడా టెండర్ పిలిచారు.విజయవాడలో మెట్రో రైలు ప్రాజెక్టులో భాగంగా మొదటి దశలో 38.40 కి.మీ మేర మెట్రో రైలు మార్గాన్ని నిర్మించనుంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రం ఆమోదం కోసం పంపించారు. మొదటి కారిడార్ గన్నవరం నుండి పీఎన్‌బీఎస్ వరకు, రెండవ కారిడార్ పెనమలూరు నుండి పీఎన్‌బీఎస్ వరకు నిర్మిస్తారు. ఈ మేరకు విజయవాడలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి జాతీయ రహదారుల సంస్థ మహానాడు కూడలి నుంచి నిడమానూరు వరకు భారీ ఫ్లైఓవర్ నిర్మించాలని ఆలోచన చేస్తోంది. ఇదే మార్గంలో రామవరప్పాడు నుంచి నిడమానూరు వరకు మెట్రో రైలు కూడా వెళ్లనుంది. అయితే దీని కోసం రెండు వేర్వేరు బ్రిడ్జిలు నిర్మిస్తే ఎక్కువ ఖర్చు అవుతుందని.. ఉమ్మడిగా 4.7 కి.మీ పొడవునా డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మించాలని నిర్ణయించారు. అప్పుడు పైన మెట్రో రైలుకు, కింద వాహనాలు వెళ్లడానికి ఇబ్బందులు ఉండవు అంటున్నారు.ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి అయ్యే ఖర్చునులు భరిస్తాయి. ఈ డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ డీపీఆర్ తయారీ కోసం బిడ్లను ఆహ్వానించారు.. ఈమేరకు ఎంపికైన సలహా సంస్థ డీపీఆర్ తయారు చేస్తుంది. ంఖఓఖీఅఐ కార్యకలాపాల కోసం జనరల్ కన్సల్టెంట్‌ను ఎంపిక చేయడానికి టెండర్ పిలిచారు. ఎంపికైన సలహా సంస్థ నాలుగేళ్ల పాటు సేవలు అందిస్తుంది.. దీని కోసం రూ.205 కోట్లతో బిడ్లు పిలిచారు. ఈ నెల 16వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు బిడ్లు దాఖలు చేయడానికి అవకాశం ఉంది.. అదే రోజు సాయంత్రం 3.30 గంటలకు బిడ్లను తెరుస్తారు.. ప్రీబిడ్ సమావేశాన్ని 12న నిర్వహిస్తారు. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం విజయవాడలో మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన పనుల్ని వేగవంతం చేసింది. ఇటు విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టు పనుల్ని కూడా వేగవంతం చేశారు.. ఈ మేరకు బిడ్ల వరకు ముందడుగు పడింది.

# రూ.5 లక్షలు కట్టాలని కే ఏ పాల్ కు హైకోర్టు సూచన

విజయవాడ పాస్టర్ ప్రవీణ్ మృతి కేసు విషయంలో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కే ఏ పాల్ కు హైకోర్టు షాక్ ఇచ్చింది. ఆయన దాఖలు చేసిన పిల్ ను హైకోర్టు విచారించింది. ఆ కేసును సిబిఐ తో విచారణ జరిపించాలని పిల్ లో పాల్ కోరారు. ఆ వ్యాజ్యాన్ని ఆయన సదుద్దేశంతోనే దాఖలు చేశారన్న రుజువు కోసం కోర్టు రిజిస్ట్రీ వద్ద రూ. 5లక్షలు కట్టాలని సూచించింది. ఆ సొమ్ము చెల్లించిన తర్వాతే విచారణ ప్రారంభిస్తామని స్పష్టం చేసింది. తదుపరి విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది.

# మంత్రాలయంలో తప్పిన పెను ప్రమాదం

## కూలిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్..

మంత్రాలయంమంత్రాలయంలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ కూలిపోయింది. అదృష్టవశాత్తు జనం ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. 40 వేల లీటర్ల సామర్థ్యం తో ఓవర్ హెడ్ ట్యాంక్ ను నిర్మించారు. ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. ట్యాంక్ నాణ్యత ప్రమాణాలపై నివేదిక ఇవ్వాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు.

# మహిళలకంటే పురుషులు ఎత్తు ఎందుకు ఉంటారో తెలుసా..?



సాధారణంగా మహిళల కంటే పురుషులు ఎందుకు ఎత్తు ఉంటారనే విషయం అందరికి తెలిసిందే. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా గమనించిన ఒక సాంప్రదాయక లైంగిక ద్విరూపత. ఈ వ్యత్యాసం జన్యుపరమైన కారకాలు, హార్మోన్ల ప్రభావం మరియు పోషణ వంటి అనేక అంశాల కారణంగా ఏర్పడుతుంది.పురుషుల్లో టెస్టోస్టిరోన్ అనే హార్మోన్ ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. మహిళల్లో ఈస్ట్రోజెన్ హార్మోన్ ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకల పెరుగుదలను కొంతవరకు నియంత్రిస్తుంది.ఎత్తు పెరుగుదలలో జన్యువుల పాత్ర కూడా చాలా ముఖ్యమైనది. తల్లిదండ్రుల ఎత్తు, కుటుంబ చరిత్ర వంటివి ఎత్తును నిర్ణయించడంలో పాత్ర వహిస్తాయి.ఆరోగ్యకరమైన ఆహారం, ముఖ్యంగా కాల్షియం, విటమిన్ డి వంటి పోషకాలు ఎముకల పెరుగుదలకు అవసరం.క్రమమైన వ్యాయామం ఎముకలను బలపరుస్తుంది మరియు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. అయితే ఇది ఒక సాధారణీకరణ మాత్రమే. రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉండే బ్లడ్ గ్రూప్ ఏదో తెలుసా? అయినప్పటికీ, ఈ సాధారణీకరణ అన్ని మహిళలు మరియు అన్ని మగవారికి వర్తించదు. అంటే కొంతమంది మహిళలు కొంతమంది పురుషుల కంటే ఎత్తుగా ఉండవచ్చు. ఇది జన్యుపరమైన వైవిధ్యాలు, జీవనశైలి మరియు ఆరోగ్య పరిస్థితుల వంటి అనేక కారకాల వల్ల సంభవిస్తుంది.ఎత్తు మన జీవితకాలంలో మారుతూ ఉంటుంది. బాల్యంలో వేగంగా పెరుగుదల జరుగుతుంది, కానీ యుక్తవయసులో పెరుగుదల నెమ్మదిగా ఉంటుంది. వృద్ధాప్యంలో ఎముకలు కుంచించుకోవడం వల్ల ఎత్తు తగ్గుతుంది. మౌళిక సదుపాయాలపై దృష్టి పెట్టాలి వ్యక్తి నుండి జన్యువులు, పోషణ, జీవనశైలి వంటి అనేక కారణాలు ఎత్తును ప్రభావితం చేస్తాయి.మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే ఎత్తు ఒకరి విలువను నిర్ణయించదు. ఎత్తు కంటే ఆరోగ్యం, తెలివితేటలు, మంచితనం వంటి గుణాలు ఎంతో ముఖ్యమైనవి.మహిళలకంటే పురుషులు సాధారణంగా ఎత్తుగా ఉండటానికి అనేక కారణాలు ఉన్నాయి. అయితే, ప్రతి వ్యక్తి వేరు మరియు అనేక అంశాలు ఎత్తును ప్రభావితం చేస్తాయి.

# మద్యం తాగేటప్పుడు స్టఫ్ తీసుకుంటున్నారా? ఇది తెలుసుకోండి

మద్యం తాగడం అనేది ఈరోజుల్లో చాలా సాధారణమైపోయింది. వీకెండ్ పార్టీలంటూ, పబ్ లంటూ.. ఇలా యువత రకరకాల పేర్లతో పార్టీలు చేసుకుంటూ ఆ పార్టీల్లో మద్యం తీసుకోవడానికి అలవాటుపడుతున్నారు. వారానికోసారేకదా అని ప్రారంభంలో అనుకుంటున్నారు.. తర్వాత అది వ్యసనంగా మారిపోతోంది. కొందరికైతే మద్యం లేకపోతే రోజు గడవదు అని చెప్పొచ్చు. మద్యం తాగేటప్పుడు మధ్యమధ్యలో ఏదో ఒకటి తింటుంటారు. మద్యం రుచి నచ్చకపోవడంవల్ల, అది చేదుగా ఉండటంవల్ల రుచి కోసం ఇలా చేస్తుంటారు. అసలు ఇలా స్టఫ్ తీసుకోవడానికి గల కారణాలేమిటనే విషయాన్ని తెలుసుకుందాం. మంచింగ్‌కు ప్రధాన కారణాలు రుచిని మెరుగుపరచడం... కొంతమందికి మద్యం రుచి నచ్చకపోవచ్చు. ఈ కారణంగా రుచిని మెరుగుపరచడానికి మంచింగ్ చేస్తారు. ఉదాహరణకు బీర్‌తో పాటు చిప్స్ లేదా పప్పులు తింటారు. మద్యం ప్రభావాన్ని వేగంగా అనుభవించడం... కొందరు మంచింగ్ చేయడం వల్ల మద్యం వేగంగా శరీరంలోకి చేరి, మత్తు త్వరగా వస్తుందని భావిస్తారు. కడుపు నిండుగా ఉండేలా చేయడం... ఖాళీ కడుపుతో మద్యం తాగితే త్వరగా మత్తు వచ్చే అవకాశం ఉంటుంది. దీన్ని నివారించడానికి కొంతమంది మంచింగ్ చేస్తారు. సాంస్కృతిక కారణాలు... కొన్ని సమాజాల్లో మద్యం తాగేటప్పుడు మంచింగ్ చేయడం ఒక సాంస్కృతిక ఆచారంగా ఉంటుంది. ఆకలిని తీర్చడం... కొంతమందికి మద్యం తాగేటప్పుడు ఆకలి వేస్తుంది. దీన్ని తీర్చడానికి మంచింగ్ చేస్తారు. రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉండే బ్లడ్ గ్రూప్ ఏదో తెలుసా? మంచింగ్‌కు ఉపయోగించే ఆహారాలు పప్పులు... ఇవి క్రంచీగా ఉండటంతో మద్యం తాగేటప్పుడు మంచి అనుభూతిని కలిగిస్తాయి. పిజ్జా, బర్గర్లు... ఇవి భారీగా ఉండటంతో కడుపు నిండుగా ఉండేలా చేస్తాయి. చాక్లెట్... చాక్లెట్‌లో ఉండే చక్కెర మద్యం యొక్క చేదు రుచిని తగ్గిస్తుంది. పండ్లు, కూరగాయలు... ఇవి ఆరోగ్యకరమైన ఎంపిక.మౌళిక సదుపాయాలపై దృష్టి పెట్టాలి మంచింగ్ చేయడం వల్ల కలిగే ప్రమాదాలు కాలేయం దెబ్బతింటుంది... మద్యం తాగడం వల్ల కాలేయంపై ఒత్తిడి పెరుగుతుంది. దీంతో పాటు మంచింగ్ చేస్తే ఈ ఒత్తిడి మరింత పెరుగుతుంది. బరువు పెరుగుదల... మంచింగ్‌లో ఎక్కువ కేలరీలు ఉంటాయి. దీని వల్ల బరువు పెరుగుతారు. జీర్ణ సమస్యలు... కొన్ని రకాల ఆహారాలు మద్యంతో కలిసి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. హ్యాంగోవర్... మంచింగ్ చేయడం వల్ల హ్యాంగోవర్ సమస్య మరింత తీవ్రమవుతుంది.



# పెదవుల రంగును బట్టి మీ ఆరోగ్య సమస్యలు తెలుసుకోవచ్చు!




పెదవులు మన ముఖానికి అందాన్ని ఇచ్చే అవయవాలే కాదు, మన ఆరోగ్యం గురించి కూడా చాలా చెబుతాయి. సాధారణంగా ఆరోగ్యకరమైన పెదవులు మృదువుగా, గులాబీ రంగులో ఉంటాయి. అయితే, పెదవుల రంగులో మార్పులు చోటుచేసు కోవడం, కొన్ని ఆరోగ్య సమస్యలకు సంకేతంగా ఉండొచ్చు. పెదవుల రంగును గమనించడం ద్వారా శరీరంలో జరుగుతున్న మార్పులను ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చు. 1. పెదవుల రంగుఫ్లగా ఉండడం: పెదవులు ఎర్రగా కాకుండా తెల్లగా కనిపించడం శరీరంలో ఆరోగ్య సమస్యల సూచనగా ఉంటుంది. ముఖ్యంగా రక్తహీనత (అనీమియా) ఉన్న వారిలో ఈ పరిస్థితి కనిపించవచ్చు. రక్తంలో హెమోగ్లోబిన్ స్థాయులు తగ్గినప్పుడు, శరీరం లో ఆమ్లజనక పంపిణీ తగ్గి, పెదవులు తెల్లగా మారతాయి. ఇది శరీరానికి తగిన పోషకాలు అంద ´టం లేదనేది స్పష్టంగా సూచిస్తుంది. జీవితంలో అతన్ని ఎప్పటికీ వదులుకోను: సమంత షాకింగ్ కామెంట్స్ 2. నీలం లేదా ఊదా రంగు పెదవులు: పెదవులు నీలం లేదా ఊదా రంగులోకి మారడం సిర్యానోసిస్ అనే సమస్యకు సంకే తం. ఇది రక్తంలో ఆమ్లజనక స్థాయులు తక్కువగా ఉన్నప్పుడు చోటుచేసుకుంటుంది. గుండె, ఊపిరి తిత్తుల సంబంధిత సమస్యలు ఉన్నప్పుడు లేదా రక్తప్రసరణలో ఆటంకం ఉన్నప్పుడు ఈ పరిస్థితి కనిపించవచ్చు. ఇది అత్యవసర వైద్య చికిత్స అవసరం ఉన్న పరిస్థితిగా పరిగణించబడుతుంది. 3. ముదురు ఎర్రగా లేదా బూడిద రంగులో పెదవులు: ముదురు ఎర్ర లేదా బూడిద రంగు పెదవులు డీహైడ్రేషన్‌కు లేదా శరీర వేడి ఎక్కువగా ఉన్న సంకేతం కావొచ్చు. శరీరంలో తగిన మోతాదులో నీరు లేకపోతే, పెదవులు పొడిబారటమే కాకుండా రంగు మారుతాయి. అలాగే, ఇది బ్లడ్ ప్రెజర్ అసమతుల్యతకు కూడా సంకేతం కావొచ్చు.4. ముదురు నల్లని చారలు: పెదవుల మీద ముదురు నల్లని చారలు ఉంటే, అది పొడిచర్మం లేదా అధిక సూర్యరశ్మి కారణంగా తలెత్తే చర్మ సమస్యల సూచన కావొచ్చు. అలాగే, ఇది కొంతమంది కోసం మెలనిన్ ఉత్పత్తి ఎక్కువగా ఉండే పరిస్థితి కావొచ్చు. కొన్నిసార్లు ఇది హార్మోనల్ మార్పులకు సంబంధించిన సమస్యలను కూడా సూచించవచ్చు. "పంచదారకు బదులుగా బెల్లం తీసుకుంటున్నారా? ఇది తెలుసుకోండి" 5. పసుపు రంగు పెదవులు: పెదవులు పసుపు రంగులోకి మారడం యకృత్తు సమస్యలకు సంకేతం కావొచ్చు. జాండిస్ వల్ల ఇది జరుగుతుంది, ఇది బైలిరుబిన్ స్థాయిలు శరీరంలో అధికంగా ఉండటాన్ని సూచిస్తుంది. ఇది వెంటనే వైద్య సలహా అవసరం ఉన్న పరిస్థితి. 6. గులాబీ కన్నా ముదురు ఎరుపు: పెదవులు మామూలు గులాబీ కన్నా ఎక్కువ ఎర్రగా కనిపిస్తే, అది హైపర్ బ్లడ్ ఫ్లో లేదా శరీరంలో వేడి అధికంగా ఉన్న సంకేతం కావొచ్చు. ముఖ్యంగా శరీరంలో చక్రవాత సంబంధిత మార్పుల సంకేతంగా కూడా ఇది ఉండవచ్చు. పెదవుల రంగు మారడానికి కారణాలు: "రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉండే బ్లడ్ గ్రూప్ ఏదో తెలుసా?" శరీరంలో నీటి శాతం తగ్గిపోవడం వల్ల పెదవులు పొడిగా మారి, రంగు మారడం జరుగుతుంది. శరీరంలో రక్తం తక్కువగా ఉండటం వల్ల పెదవులు లేతగా లేదా తెల్లగా మారవచ్చు. విటమిన్ బి12, ఫోలిక్ యాసిడ్ వంటి విటమిన్ల లోపం కూడా పెదవుల రంగును ప్రభావితం చేస్తుంది.సమతుల్య ఆహారం తీసుకోకపోవడం వల్ల పెదవులు పొడిగా మారి, వాపు రావచ్చు. ధూమపానం పెదవుల రంగును మార్చి, నల్లగా మార్చడానికి కారణమవుతుంది. కొన్ని రకాల మందులు పెదవుల రంగును మార్చవచ్చు. అంతే కాకుండా కొన్ని రకాల అంటువ్యాధులు కూడా పెదవుల రంగును ప్రభావితం చేస్తాయి. కొన్ని ఆహారాలు లేదా పదార్థాలకు అలెర్జీ ఉండటం వల్ల పెదవులు ఉబ్బిపోవచ్చు లేదా ఎర్రగా మారవచ్చు. పెదవుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎలా? శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడం వల్ల పెదవులు పొడిబారకుండా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల పెదవులు ఆరోగ్యంగా ఉంటాయి. ధూమపానం పెదవులకు హాని కలిగిస్తుంది. ఎండ నుండి పెదవులను రక్షించడానికి లిప్ బామ్‌తో పాటు సన్‌స్క్రీన్ కూడా వాడండి. పెదవులు పొడిబారకుండా ఉండటానికి లిప్ బామ్‌ను రోజూ వాడండి. పెదవుల రంగులో ఏదైనా మార్పు కనిపిస్తే వైద్యుడిని సంప్రదించడం మంచిది. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా పెదవుల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# కళ్ళు ఆరోగ్యంగా ఉండాలా? అయితే ఇవి తినండి!



సర్వేంద్రియానం నయనం ప్రధానం అంటారు. అటువంటి కళ్ళ ఆరోగ్య విషయంలో ప్రతి ఒక్కరు కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రస్తుతం చాలా మంది కంటి సమస్యలతో బాధపడుతూ చిన్న వయసు నుండి కళ్ళజోళ్ళు వాడాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే కంటి ఆరోగ్యం కోసం మంచి ఆహారాలను తీసుకుంటే అటువంటి ఇబ్బందులు లేకుండా కళ్ళను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు అని డైటీషియన్లు చెబుతున్నారు. మరి కంటి ఆరోగ్యం కోసం తీసుకోవలసిన ఆహారాల విషయానికి వస్తే.. క్యారెట్లు క్యారెట్లలో బీటా కెరోటిన్ ఉంటుంది. విటమిన్ ఏ తో కూడి ఉంటుంది. ఇది మన కంటి ఆరోగ్యాన్ని బాగా మెరుగుపరుస్తుంది. ప్రతి ఒక్కరూ తమ డైట్ ప్లాన్ లో క్యారెట్ లను చేర్చుకోవడం వల్ల రేచీకటి సమస్య నుంచి బయటపడతారు. దృష్టి సమస్యలు బాగా తగ్గుతాయి. జగన్ సోదరుడికి కూటమి ప్రభుత్వం భారీ గిఫ్ట్..!! చేపలు చేపలలో ఒమేగా త్రీ ఫ్యాటీ ఆసిడ్స్ ఉంటాయి. చేపలు రెటీనా ఆరోగ్యానికి బాగా తోడ్పడతాయి. చేపలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కంటి సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. బచ్చలి కూర బచ్చల కూర వంటి ఆకుకూరలలో కంటి ఆరోగ్యానికి మేలు చేసే బోలెడు పోషకాలు ఉంటాయి. లుటీన్ మరియు జియాక్సంతిన్ వంటివి, కెరోటినాయిడ్స్ వంటివి బచ్చలకూరలో ఉండడం వల్ల ఇవి మన కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. గుడ్లు కోడిగుడ్లు జింక్ యొక్క అద్భుతమైన మూలం. ఇవి కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయి. జింక్ విటమిన్ ఏ ను కాలేయం నుండి రెటీనాకు రవాణా చేయడంలో సహాయపడుతుంది. కనుక గుడ్లు కంటి ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. "చద్దన్నం తింటున్నారా? ముందు ఇది తెలుసుకోండి!" బ్లూ బెర్రీస్ కళ్ళు ఆరోగ్యంగా ఉండాలనుకునేవారు బ్లూ బెర్రీస్ ని కూడా తీసుకుంటే మంచిది. ఇందులో ఉండే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు కంటి ఒత్తిడిని అలసటను తగ్గించడానికి సహాయపడతాయి. ఇది కంటిలోని సున్నితమైన రక్తనాళాలను కాపాడతాయి. మీ ఆహారంలో బ్లూ బెర్రీస్ ను భాగం చేసుకుంటే మంచిది.మౌళిక సదుపాయాలపై దృష్టి పెట్టాలి 5 బ్రోకలీ బ్రోకలీ అనేది విటమిన్ సి, లుటిన్,జియాక్సంతిన్ మరియు బీటా కెరోటిన్ యొక్క పోషకాలతో ఇది కంటి ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుంది. దృష్టి సంబంధిత సమస్యల ప్రమాదాన్ని బ్రోకలీ తగ్గిస్తుంది. చిలకడదుంపలు చిలకడదుంపలు బీటా కెరోటిన్ యొక్క అద్భుతమైన మూలం. ఇది మన కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. చిలకడదుంపలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అవసరమైన పోషకాహారం అందించినట్టు అవుతుంది. ఇది కంటి సమస్యలను బాగా తగ్గిస్తుంది. " హెయిర్ ఫాల్ బాధిస్తుందా? ఈ ఆహారాలతో జుట్టు రాలటం తగ్గుతుంది!" బాదం పప్పు ఇక బాదంపప్పులో విటమిన్ ఈ పుష్కలంగా ఉంటుంది. బాదంపప్పును ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల కూడా బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. దృష్టిలోపాలు తగ్గి కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది.




# హిట్ 3 బాక్సాఫీస్.. అనుకున్నట్లే టార్గెట్ ఫినిష్ చేసిన అర్జున్ సర్కార్!



: ఇటీవల టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద వరుస ఫ్లాప్‌లు చూసింది. అయితే నాని నటించిన 'హిట్ 3: ది థర్డ్ కేస్' సినిమా ఇండస్ట్రీకి ఊపిరి పోసింది. శైలేష్ కొలను డైరెక్షన్‌లో వచ్చిన ఈ క్రైమ్ థ్రిల్లర్, మే 1 రిలీజై, ఆరు రోజుల్లోనే అన్ని ఏరియాల్లో బ్రేక్ ఈవెన్ సాధించి టాలీవుడ్‌కు కొత్త జోష్ తెచ్చింది. ఈ సినిమా వరల్డ్‌వైడ్ రూ.100 కోట్ల మార్క్‌ను దాటడం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. ఇటీవలి కాలంలో సినిమాలు ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పించడంలో విఫలమవుతున్న సమయంలో, 'హిట్ 3' సక్సెస్ ఇండస్ట్రీకి ఊరటనిచ్చింది.  సినిమా 'ం' సెన్సార్ తో రావడం, ఫ్యామిలీ ఆడియన్స్, చిన్న పిల్లలు దూరంగా ఉండాలని ముందే చెప్పడం రిస్క్‌గా భావించినా, 'హిట్ 3' అద్భుతమైన కలెక్షన్స్ సాధించింది. యూత్, మాస్ ఆడియన్స్‌ను ఎక్కువగా ఆకర్షించడంతో సినిమా బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్లింది. నాని ఇంటెన్స్ ఐపీఎస్ రోల్, హాలీవుడ్ స్టైల్ యాక్షన్ సీన్స్, సస్పెన్స్ ఎలిమెంట్స్ కూడా యూత్‌ను థియేటర్లకు రప్పించాయి. ఈ రిస్క్ తీసుకున్నా సినిమా సక్సెస్ నాని స్టార్‌డమ్‌ను మరోసారి నిరూపించింది. సినిమా తొలి వీకెండ్‌ను పక్కాగా ఉపయోగించుకుంది. దాదాపు అన్ని ఏరియాల్లో మంచి కలెక్షన్స్ సాధించి డిస్ట్రిబ్యూటర్స్‌ను సంతోషపరిచింది. నైజాం, ఉత్తరాంధ్ర, ఓవర్సీస్ మార్కెట్స్‌లో సినిమా ఇప్పటికే లాభాల జోన్‌లోకి చేరింది. హైదరాబాద్‌లో హౌస్‌ఫుల్ షోలతో దూసుకెళ్లిన ఈ సినిమా, ఆంధ్రప్రదేశ్‌లో కూడా బుకింగ్స్ జోరుగా సాగాయి. డిస్ట్రిబ్యూటర్స్ ఈ సినిమా విజయంతో ఫుల్ హ్యాపీగా ఉన్నట్లు సమాచారం. ఇక 'హిట్ 3' ఇండియాలోనే కాదు, అమెరికాలో కూడా భారీ కలెక్షన్స్ అందుకుంటోంది. నార్త్ అమెరికాలో ఈ సినిమా వి2 మిలియన్ (రూ.16.8 కోట్లు) మార్క్‌ను దాటింది. ఈ రేంజ్‌లో వసూళ్లు సాధించడం నాని కెరీర్‌లో మూడోసారి, అది కూడా వరుసగా మూడో హిట్‌గా నిలిచింది. అమెరికాలో బ్రేక్ ఈవెన్ టార్గెట్ పెద్దగానే ఉన్నా, సినిమా ఆ మార్క్‌ను సులువుగా దాటేసింది. ఎన్ఆర్ఐ ఆడియన్స్‌ను ఆకర్షించడంలో నాని సత్తా మరోసారి రుజువైంది.ఆరు రోజుల్లో అన్ని ఏరియాల్లో బ్రేక్ ఈవెన్ సాధించిన 'హిట్ 3', టోటల్‌గా రూ.100 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. ఈ సినిమా నైజం ఏరియాలో ఇప్పటికి మంచి ఆక్యుపెన్సీ సాధించింది. ఆంధ్రప్రదేశ్‌లో టికెట్ ధరలు పెరిగినప్పటికీ, యూత్, మాస్ ఆడియన్స్ సపోర్ట్‌తో సినిమా దూసుకెళ్లింది. ఈ సినిమా ఓవర్సీస్‌లో కూడా లాభాల జోన్‌లోకి చేరడం నాని స్టార్‌డమ్‌ను చాటుతోంది. 2025లో సాలిడ్ హిట్‌లలో 'హిట్ 3' ఒకటిగా నిలిచింది. వీకెండ్ తర్వాత కూడా సినిమా మంచి ఆక్యుపెన్సీతో కొనసాగుతోందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

# వెంకీ అట్లూరి.. ఏదో గట్టిగానే ప్లాన్ చేస్తున్నాడు!

టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరికి ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. రీసెంట్ గా లక్కీ భాస్కర్ మూవీతో ఆయన మంచి హిట్ ను అందుకున్నారు. మాలీవుడ్ స్టార్ నటుడు దుల్కర్ సల్మాన్ లీడ్ రోల్ లో యాక్ట్ చేసిన ఆ సినిమాతో అందరినీ మెప్పించారు. తన టాలెంట్ తో మరోసారి సినీ ప్రియులను ఆకట్టుకున్నారు. ఇప్పుడు కోలీవుడ్ స్టార్ సూర్యతో వర్క్ చేస్తున్నారు. ఆ విషయాన్ని కొద్ది రోజుల క్రితం సూర్యనే వెల్లడించారు. తన రీసెంట్ మూవీ రెట్రో ప్రమోషనల్ ఈవెంట్ లో వెంకీ అట్లూరితో సినిమా చేస్తున్నట్లు తెలిపారు. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత నాగవంశీ నిర్మించనున్నట్లు కూడా అప్డేట్ ఇచ్చారు సూర్య.  దీంతో ఇప్పటికే ఆ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో వెంకీ అట్లూరి తన అప్ కమింగ్ ప్రాజెక్టులపై మాట్లాడారు. తన నెక్స్ట్ మూవీ.. డైరెక్టర్ కోలీవుడ్ సినిమా అని తెలిపారు. ఆ సమయంలో హోస్ట్.. ఆ ప్రాజెక్ట్ సూర్యతోపాటు ధనుష్ కూడా యాక్ట్ చేస్తున్నారని విన్నాం.. నిజమేనా అని అడిగారు. దీంతో ఒక వారంలో మూవీ అప్డేట్ వస్తుందని తెలిపారు. ఆ సినిమా తన డ్రీమ్ ప్రాజెక్ట్ ను కూడా చెప్పారు. ప్రస్తుతం సూర్య.. ఆర్జే బాలాజీతో వర్క్ చేస్తున్న విషయం తెలిసిందే. అదే సమయంలో వెంకీ అట్లూరి ప్రాజెక్టును కూడా పారలల్ గా కంప్లీట్ చేయాలని నిర్ణయించుకున్నట్లు ఇప్పుడు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.  అయితే ధనుష్.. అటు నటుడిగా.. ఇటు నిర్మాతగా బిజీగా ఉన్నారు. ఇప్పుడు పలు సినిమాలను పూర్తి చేస్తున్నారు. అదే సమయంలో వెంకీ అట్లూరితో సార్ సినిమాకు



గాను వర్క్ చేసిన విషయం తెలిసిందే. ఆ మూవీతో వేరే లెవెల్ హిట్ అందుకున్నారు. తమిళం, తెలుగు.. రెండు భాషల్లో కూడా సార్ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఇప్పుడు మరోసారి సూర్య సినిమాలో ధనుష్ నటిస్తున్నారా అని హోస్ట్ అడగడంతో అంతా షాకవుతున్నారు. తన డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన ఆ మూవీ కోసం వెంకీ అట్లూరి ఏదో గట్టిగానే ప్లాన్ చేస్తున్నట్లు ఉన్నారని నెటిజన్లు, సినీ ప్రియులు కామెంట్స్ పెడుతున్నారు. మరోసారి తన టాలెంట్ తో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టడం పక్కాలా అనిపిస్తుందని చెబుతున్నారు. మరి చూడాలి వెంకీ అట్లూరి ఏం చేస్తారో.. ఎలాంటి అప్డేట్ ఇస్తారో..

# ఇవానాతో యంగ్ హీరో లిప్ కిస్!



యంగ్ హీరో శ్రీవిష్ణు సినిమాలంటే ఎలా ఉంటాయో చెప్పాల్సిన పనిలేదు. ఆయన అన్నీ డిసెంట్ సినిమా లు..పాత్రలే పోషిస్తుంటాడు. హీరోయిన్లతో రొమాంటిక్ సన్నివేశాలు...పెదవి ముద్దులు...ఇంటిమేట్ సన్నివేశాలు లాంటివి ఉండవు. కథని నమ్మి సినిమా చేస్తాడు తప్ప అందులో అసభ్యత కొరుకోడు. ఇప్పటి వరకూ శ్రీవిష్ణు సినిమాలు చూస్తే ఈ సంగతి క్లియర్ గా అర్థమవుతుంది. అయితే 'సింగిల్' సినిమా కోసం శ్రీవిష్ణు రూల్స్ బ్రేక్ చేసినట్లు వినిపిస్తుంది. శ్రీవిష్ణు హీరోగా 'సింగిల్' చిత్రం తెరకెక్కిన సంగతి తెలిసిందే. ఇందులో ఇవానా, కేతిక శర్మ నాయికలుగా నటించారు. ఆద్యంతం వినోదాత్మకంగా తెరకెక్కించిన చిత్రమిది. అయితే ఇందులో కొన్ని రొమాంటిక్ సన్నివేశాలకు దర్శకుడు ఛాన్స్ తీసుకన్నాడట. దీనిలో భాగంగా ఓ సన్నివేశంలో ఇవానా– శ్రీవిష్ణు మధ్య గాఢమైన పెదవి ముద్దు సన్ని వేశం ఒకటుందట.అక్కడ సీన్ డిమాండ్ చేయడంతో ఈ ముద్దు సన్నివేశం పెట్టినట్లు వినిపిస్తుంది. ఇదే నిజమైతే థియేటర్లో కాక మామూలుగా ఉండదు. ఎందుకంటే ఆ ముద్దు సన్నివేశలో నటించింది ఇవానా? ఆమెకు టాలీవుడ్ లో మంచి క్రేజ్ ఉంది. ఇవానా అంటే తెలుగు కుర్రాళ్లు అసాధారణమైన అభిమానం చూపిస్తారు. 'లవ్ టుడే' అనే డబ్బింగ్ సినిమాతోనే ఈ రేంజ్ లో ఫాలోయింగ్ ఏర్పడింది. అందులో డబుల్ మీనింగ్ డైలాగులు... బూతు సంభాషణలతో అమ్మడు బాగా దగ్గరైంది. అలాంటి బ్యూటీ పెదవి ముద్దులో నటించిందంటే? థియేటర్లలో అల్లకల్లోలం జరిగిపోదు. ఇవానాకున్న ఈ ఫాలోయింగ్ని ఎన్ క్యాష్ చేసుకుందామనే దర్శకుడు ఇలా ప్లాన్ చేసాడా? ఏంటి? మరి ఈ ప్రచారంలో నిజమెంతో తెలియాల్సి ఉంది.

# శ్రీ విష్ణు, సమంత సినిమాలకు గోల్డెన్ ఛాన్స్

పండగ సీజన్ల తర్వాత టాలీవుడ్ లో ఎక్కువగా సినిమాలు, కలెక్షన్లు వచ్చే సీజన్ సమ్మర్ సీజనే. స్కూళ్లకు, కాలేజీలకు సెలవులు ఉండటంతో ఫ్యామిలీ మొత్తం కలిసి సినిమాకు వెళ్లాలనుకునే వారు ఎక్కువ. మామూలు రోజుల్లో ఒక టికెట్ వచ్చే దగ్గర, సమ్మర్ లో మూడు నాలుగు టికెట్స్ రావడమంటే కలెక్షన్లలో ఎంతో తేడా వస్తుందని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ ఏడాది ఆల్రెడీ సమ్మర్ హాలిడేస్ సీజన్ స్టార్ట్ అయిపోయింది. నేచురల్ స్టార్ నాని ఈసారి మే ను ఎంతో గ్రాండ్ గా స్టార్ట్ చేశాడు. మే 1న రిలీజైన హిట్3 సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లను రాబడుతుంది. హిట్ 3 ఇప్పటికే సెకండ్ వీక్ లోకి




ఎంటరైంది. ఇదిలా ఉంటే ఈ వారం బాక్సాఫీస్ వద్ద రెండు సినిమాలు రిలీజ్ కాబోతున్నాయి.అందులో ఒకటి శ్రీవిష్ణు సింగిల్ కాగా రెండోది సమంత నిర్మించిన మొదటి సినిమా శుభం. ఈ రెండు సినిమాలు మే 9న రిలీజ్ కానున్నాయి. అందులో శ్రీవిష్ణు సింగిల్ సినిమా రొమాంటిక్ కామెడీ తో పాటూ యూత్‌ఫుల్ ఎంటర్టైనర్ అని ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది. ఈ సినిమాకు శ్రీవిష్ణు చేస్తున్న డిఫరెంట్ ప్రమోషన్స్ కూడా యూత్ ను ఎట్రాక్ట్ చేస్తున్నాయి. ఇక సమంత శుభంతో నిర్మాతగా ఎంట్రీ ఇస్తున్న సినిమా కావడంతో ఆల్రెడీ దీనిపై మంచి బజ్ ఉంది. చిన్న బడ్జెట్ తో రూపొందిన ఈ హర్రర్ డ్రామాలో సమంత కూడా ఓ గెస్ట్ రోల్ చేస్తోంది. టీవీ సీరియల్స్ పై డైరెక్టర్ ప్రవీణ్ కండ్రేగుల చేసిన ప్రయత్నం అందరినీ నవ్విస్తుందని, శుభం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుందని చిత్ర యూనిట్ ఎంతో నమ్మకంగా ఉంది.  అయితే మే 9న రిలీజ్ కానున్న శ్రీవిష్ణు సింగిల్ సినిమాకీ, సమంత శుభం సినిమాకీ ఓ పెద్ద అడ్వాంటేజ్ ఉంది. ఈ వారం ఇవి రెండు కాకుండా మరే సినిమాలూ రావడం లేదు. దానికి తోడు నెక్స్ట్ వీక్ ఎలాంటి థియేట్రికల్ రిలీజ్‌లూ లేవు. విజయ్ దేవరకొండ కింగ్‌డమ్ వచ్చే వరకు ఈ రెండు సినిమాలకు ఫ్రీ గ్రౌండ్ దొరుకుతుంది. కాబట్టి సినిమాలకు మంచి టాక్ రావడమే లేటు. ఆడియన్స్ ను కంటెంట్ తో ఇంప్రెస్ చేయగలిగితే ఈ రెండు సినిమాలకూ కాసుల వర్షం కురవడం ఖాయం. చూడాలి మరి ఈ రెండు సినిమాలూ ఎలాంటి ఫలితాల్ని అందుకుంటాయో.



# పవన్ కళ్యాణ్ లైనప్ లో మరో సినిమా

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు మళ్ళీ వరుసగా గుడ్ న్యూస్ లు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా రాజకీయ బాధ్యతలు నిర్వర్తిస్తూనే, సినిమాలతో బిజీగా ఉన్న పవన్ తన లైనప్‌లో ఐదు భారీ ప్రాజెక్టులను రెడీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే 'హరిహర వీరమల్లు పార్ట్ 1', 'ఓజీ పార్ట్ 1', 'ఉస్తాద్ భగత్ సింగ్', 'హరిహర వీరమల్లు పార్ట్ 2', 'ఓజీ పార్ట్ 2' సినిమాలతో అభిమానులకు ఫుల్ ట్రీట్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నాడు. ం పవన్ తీసుకున్న అడ్వాన్స్ లు రెమ్యునరేషన్స్ కారణంగా ఈ లైనప్ ను కచ్చితంగా పూర్తి చేయాల్సిందే. ఇక ఈ సినిమాలతో పాటు మరో డైరెక్టర్‌తో కొత్త సినిమా గురించి కూడా టాక్ నడుస్తోంది. 'హరిహర వీరమల్లు' సినిమా షూటింగ్ ఇటీవల ముగిసిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం పార్ట్ 1 రిలీజ్ కోసం ఫ్యాన్స్ ఆతృతగా ఎదురుచూస్తున్నారు. క్రిష్ జగర్లమూడి, జ్యోతి కృష్ణ దర్శకత్వంలో 17వ శతాబ్దం మొఘల్ సామ్రాజ్య నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమా, రిలీజ్ డేట్‌పై అభిమానులు ఆసక్తిగా ఉన్నారు. జూన్ 14న రిలీజ్ చేసే అవకాశం ఉంది ఇక సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న 'ఓజీ' సినిమా కూడా రెండు భాగాలుగా రాబోతోంది. 'ఓజీ పార్ట్ 1'లో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ రోల్‌లో కనిపించనున్నాడు. ఈ సినిమా షూటింగ్ కూడా దాదాపు ముగింపు దశలో ఉంది. ఈ సినిమా రిలీజ్ డేట్‌పై కూడా అభిమానులు ఆసక్తిగా ఉన్నారు. ఇక 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోంది. ఈ సినిమాలో పవన్ ఓ రిజల్యూట్ కాప్ రోల్‌లో కనిపించనున్నాడు. ఈ సినిమా కూడా షూటింగ్ దశలో ఉంది. ఈ సినిమాల మధ్యలో పవన్ కళ్యాణ్ మరో డైరెక్టర్‌తో కొత్త సినిమా చేయబోతున్నట్లు టాక్ నడుస్తోంది. నిర్మాత రామ్ తళ్లూరి మూడేళ్ళ క్రితమే పవన్ కు అడ్వాన్స్ ఇచ్చారు. అసలైతే సురేందర్ రెడ్డితో సినిమా చేయాలి. కానీ ఆ కాంబినేషన్ కుదరలేదు. ఇక నిర్మాత మరో దర్శకుడిని వెతికే పనిలో పడ్డారు. కచ్చితంగా పవన్ తో సినిమా చేయాలి అనే ఆలోచనలో ఆయన ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ఈ ప్రాజెక్ట్ గురించి ఇంకా అధికారిక వివరాలు రాలేదు, కానీ ఈ వార్త అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. పవన్ రాజకీయ బాధ్యతల మధ్య సినిమాలకు సమయం కేటాయించడం కష్టమైనా, మాట ఇచ్చిన నిర్మాత కోసం ఈ కొత్త ప్రాజెక్ట్‌ను సైన్ చేసే అవకాశం ఉందని సమాచారం. పవన్ కళ్యాణ్ ఈ లైనప్‌తో బాక్సాఫీస్ వద్ద సందడి చేయడానికి సిద్ధమవుతున్నాడు. 'హరిహర వీరమల్లు' పార్ట్ 2, 'ఓజీ' పార్ట్ 2 సినిమాలు కూడా అభిమానులకు భారీ ట్రీట్ ఇవ్వనున్నాయి. ఈ సినిమాలతో పవన్ మరోసారి తన స్టార్‌డమ్‌ను స్ట్రాంగ్ గా హైలెట్ చేసే అవకాశం ఉంది.



## ఏలుమలైరెడ్డి భౌతిక కాయానికి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నివాళులు..!

చెవిరెడ్డి లక్ష్మీ, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు హాజరు.



తిరుపతి(విజయ సారథి):తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయతీ సర్పంచ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రామచంద్రా రెడ్డి తండ్రి ఏలుమలై రెడ్డి భౌతిక కాయానికి చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఏలుమలై రెడ్డి బుధవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. ఆ విషయం తెలుసుకున్న చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు కూడా రామచంద్రారెడ్డి ఇంటికి చేరుకుని నివాళులు అర్పించారు. అనంతరం రామచంద్రా రెడ్డితో పాటు ఎంపీటీసీ నరేష్ రెడ్డి కుటుంబ సభ్యులు అందరినీ పరామర్శించి ధైర్యం చెప్పారు. విషాదంలో మునిగిన రామచంద్రా రెడ్డి కుటుంబానికి చెవిరెడ్డి కుటుంబీకులు అండగా నిలబడ్డారు.

## మూగ జీవికి అండగా హెల్పింగ్ హార్ట్స్



తిరుపతి(విజయ సారథి):కాలు విరిగి పోయి చాలా భాదపడుతున్న ఒక మూగ జీవి ఆవు దూడకి హెల్పింగ్ హార్ట్స్ అండగా నిలబడి శస్త్రచికిత్సలు చేయించడం జరిగింది. తిరుపతి ఎస్వీ హైస్కూల్ గ్రౌండ్ వద్ద కాలు విరిగిన ఆవు దూడను గమనించిన హెల్పింగ్ హార్ట్స్ ప్రతినిధులు కల్లుపల్లి సురేంధర్ రెడ్డి, చంద్రగిరి కిశోర్ రెడ్డి, అడ్రాయిట్ ప్రణిత్ రెడ్డి, శేఖర్ నాయర్, చంద్రల చౌరవతో మరికొంత మంది ఇందిరానగర్ వారి సహకారంతో హాస్పిటల్ కి తీసుకు వెల్లగా తిరుపతి ఎస్వీ వెటర్నరీ హాస్పిటల్ సర్జన్ ప్రొపెసర్ డాక్టర్ రఘునాధ్, డాక్టర్ భారతీ వారి వైధ్య బృందం ప్రత్యేక శ్రద్ధ చూపి ఆవు దూడకి వైధ్యం అందించి, అల్యూమినియం రాడ్ లతో పిండి కట్టు వేసి కాలుకు చికిత్స అందించడం జరిగింది.

## దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు

శ్రీశైలం(విజయ సారథి):లోకకల్యాణంకోసం దేవస్థానం గురువారం ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది.ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీ సేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది.ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆతరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి.లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు.శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజనగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది.నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు.కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువ కావడముతో, నృసింహసరస్వతీస్వామి ఆదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు.శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చోని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

## సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీశైలం(విజయ సారథి):దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీ విభూది రామ్ ప్రసాద్ మరియు వారి బృందం, కాకినాడ వారిచే శివలీలలు కంజర కథాగానం కార్యక్రమం ఏర్పాటు చేయబడినది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ కంజరి కథా కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.కార్యక్రమములో హార్మోనియం సహకారాన్ని వి. చక్రి అందిస్తుండగా, డోలక్ సహకారాన్ని వి. అజయ్ అందించనున్నారు.కాగా శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# ఓ.ఎలాంటి విఫత్కర పరిస్థితులను అయినా సమర్థవంతంగా ఎదుర్కొంటాం..!

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.

ఏధైనా విఫత్తులు జరిగితే.. ఎలాంటి రెస్క్యూ చర్యలు చేపట్టాలి అనే అంశంపై కడప రైల్వేస్టేషన్ లో సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్









కడప(విజయ సారథి):అనుకోని ఘటనలు ఏమైనా జరిగినట్లయితే వాటిని సమర్ధంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అన్ని వేళలా సన్నద్ధంగా ఉంటుంని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా.. అత్యంత జన సంచారం ఉండే కడప రైల్వేస్టేషన్ లో గురువారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. అకస్మాత్తుగా ఏదైనా ప్రమాద సంఘటన జరిగితే ప్రజలు ఎలా స్పందించాలో ముందు నుంచే అప్రమత్తం చేస్తున్నామని పేర్కొన్నారు. అనుకోని రీతిలో ఉగ్రదాడులు జరిగినా, బాంబులు పేలినా, అగ్ని ప్రమాదాలు వాటిల్లినా ఎలా వ్యవహరించాలి అనే అంశాలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ రక్షణ దళాలు ప్రదర్శనలు చేయడం చాలా ఉత్కంఠభరితమైన అనుభూతిని ఇక్కడి ప్రయాణీకులు ఎదుర్కొన్నారన్నారు. సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ లో భాగంగా జిల్లాలోని పలు ఉత్పాదక కేంద్రాలైన ఎన్టీపీసీ, హెచ్ పిసిఎల్, ఐఓసీఎల్, యూసీఐఎల్ లతో పాటు రైల్వేస్టేషన్ల, విమానాశ్రయం, బస్ స్టాండు లాంటి జనసంచార ప్రదేశాల్లో మాక్ డ్రిల్ ద్వారా విఫత్కర పరిస్థితుల్లో ప్రజలకు రక్షణ, తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై.. సాధారణ సివిల్ మాక్ డ్రిల్స్ నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇప్పటికే కొన్నించోట్ల ఈ మాక్ డ్రిల్ కార్యక్రమాలు చేపట్టామన్నారు. నిజమైన ఘట్టంలో ఏ విధంగా అధికారిక బృందాలు, వైద్య బృందాలు వ్యవహరిస్తాయో తెలుపుతూ ప్రదర్శనలు ఇస్తున్నామని చెప్పారు. అగ్నిమాపక వాహనాలను, అంబులెన్స్ లను, ఎమెర్జెన్సీ రెస్పాన్స్ టీములు, ఎమెర్జెన్సీ సహాయక వాహనాలు, తాత్కాలిక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని, రక్షణ చర్యల్లో వినియోగించే అన్ని రకాల పరికరాలను ప్రదర్శనలో ఉంచామని కలెక్టర్ వివరించారు. భవిష్యత్తులో అనుకోని ఘటనలు ఏమైనా జరిగినట్లయితే వాటిని సమర్ధంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అన్ని వేళలా సన్నద్ధంగా ఉందని తెలియజేసారు.కాగా.. రైల్వే స్టేషన్ భవనాలపై ఉగ్రమూకల బాంబులతో దాడులు చేస్తే.. అక్కడ ఎదురయ్యే పరిస్థితులకు స్పందించిన అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలను అదుపు చేయడం, వెనువెంటనే సంఘటనా స్థలానికి మాస్క్ లు ధరించి చేరుకున్న ఎస్.డి.ఆర్.ఎఫ్. సహాయక సిబ్బంది ప్రమాదంలో చిక్కుకున్న ప్రజలను కాపాడడం, నిచ్చెన, రోప్ సాయంతో కొందరిని, మెట్ల మార్గం ద్వారా మరి ప్రమాదంలో గాయపడిన వారిని హుటాహుటిన ప్రమాద స్థలానికి సమీపంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక వైద్య శిబిరాలకు తరలించి ప్రథమ చికిత్స అందించిన తీరు.. ప్రజల్లో మంచి అవగాహనను పెంపొందించిందన్నారు. ఇలాంటి మాక్ డ్రిల్ ద్వారా విఫత్కర పరిస్థితుల్లో సంభవించే పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి అనే విషయాలపై ప్రజలకు చక్కటి సందేశాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. అలారం మోగినప్పుడు ఏ విధంగా స్పందించాలో.. సేఫ్ జోన్ కు ఎలా చేరుకోవాలో తెలిపాయి. రోప్ ల సాయంతో భవనాలపై నుంచి కిందకు ఎలా దిగాలో చేసి చూపించాయి. ఈ క్రమంలో ఎస్.డి.ఆర్.ఎఫ్. ప్రత్యేక వాహనంలో ఉండే పరికరాల వినియోగం, వాటితో ప్రమాదం నుంచి ఎలా తప్పించుకోవచ్చో ఎస్.డి.ఆర్.ఎఫ్. అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారన్నారు.మరో వైపు ఇది నిజమైన సంఘటన కాదు అని తేలియజేస్తూ ప్రజలను భయాందోళనకు గురికాకుండా.. సందేశాత్మక రూపకంలా సాగిన ఈ మాక్ డ్రిల్ లో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక పౌరులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ మాక్ డ్రిల్ లో భాగంగా నిర్వహించిన ఆపరేషన్లలో సివిల్ డిఫెన్స్, అగ్నిమాపక, ఎస్.డి.ఆర్.ఎఫ్., ఎన్.డి.ఆర్.ఎఫ్., పోలీసు, కేఎంసీ, రెవెన్యూ, సివిల్ సప్లైస్, వైద్య శాఖ, పలువురు వాలంటీర్లు భాగస్వామ్యమవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు.ఈ మాక్ డ్రిల్ కార్యక్రమాలను జేసీ అదితిసింగ్, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, డిఎస్పీ.వెంకటేశ్వర్లు, కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, జిల్లా ఫైర్ అధికారి ధర్మారావు దగ్గరుండి పర్యవేక్షించగా.. పలువురు పోలీసు, ఆర్పీఎఫ్, మెడికల్, జిల్లా అధికారులు, రెవెన్యూ, కెఎంసి, ఆ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం డి ఎన్ టి సంఘాలకు ఎన్ ఎస్ ఎఫ్ డి సి చే రివాల్వింగ్ ఫండ్, వ్యాపార ఉత్పత్తుల ప్రారంభం

శ్రీ కే సూర్య ప్రకాష్ గౌడ్ ఏపీ డీఎన్టీ సీడ్స్ ప్రాజెక్ట్ సీనియర్ ఆఫీసర్,ఎన్ఐఎంఎస్ఎం

.తిరుపతి(విజయ సారథి):తిరుపతి జిల్లా పుత్తూరు మండలంలోని కళ్యాణపురం ఎస్టీ కాలనీ మరియు గోపాలకృష్ణాపురం ఎస్టీ కాలనీల యందు డిఎన్టి సంఘాల సభ్యులు కేంద్ర సాంఘిక మరియు సాధికారత సంక్షేమ శాఖ పరిధిలోని ప్రభుత్వ సంచార జాతులు సంచార తెగలు బోర్డు( డిఎన్టి బోర్డు ) మరియు ఎన్ ఎస్ ఎఫ్ డి సి ఢ ఎన్ ఐ ఎం ఎస్ ఎం ఎ సంయుక్త సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాపార ఉత్పత్తుల షాపులను ( ఫినాయిల్ తయారీ, పిండి రుబ్బే మిషన్, చిల్లర అంగడి, టిఫిన్ సెంటర్, కూరగాయల వ్యాపారం) ప్రారంభానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ డిఎన్టి సీడ్స్ ప్రాజెక్ట్ సీనియర్ ఆఫీసర్ శ్రీ కే సూర్య ప్రకాష్ గౌడ్ గారు చే రిబ్బన్ కట్ చేసే ప్రారంభించడం జరిగిందని ఉమ్మడి చిత్తూరు జిల్లా డిఎన్టియు ప్రాజెక్ట్ ఇన్చార్జి, పరివర్తన సేవా సంస్థ అధ్యక్షులు పి అమర్నాథ్ తెలియజేశారు.



షాపులు ప్రారంభ అనంతరం ముఖ్యఅతిథి కే సూర్య ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డిఎన్టి బోర్డు ద్వారా సంచార జాతులు సంచార తెగల కులాలు ఏర్పాటు చేసుకున్న మహిళా సంఘాల సభ్యులకు ఇటీవల బ్యాంకుల ద్వారా రెవలింగ్ ఫండ్ పంపిణీ జరిగింది, ఈ ఫండ్ ద్వారా సభ్యులందరూ ఉమ్మడిగా ఏర్పడి పైన కనపరిచిన విధంగా వ్యాపార ఉత్పత్తుల షాపులను ప్రారంభించుకోవడం చాలా అభినందించదగ్గ విషయమని , అలాగే క్రమం తప్పకుండా బ్యాంకు లావాదేవీలు చేసి వ్యాపార అభివృద్ధికి కావలసిన మెళుకువలు శిక్షణను కూడా డి అండ్ డి బోర్డు నుండి పొంది వస్తువు కొనుగోలు అమ్మకాలు, డిజిటల్ మార్కెటింగ్, నాణ్యత, ఖర్చులు జమలు పట్ల మరింత అవగాహన పెంచుకొని వినూత్నమైన వ్యాపార కార్యక్రమంతో సంకల్ప సిద్ధితో ఐక్యంగా పనిచేసే కుటుంబానికి మరింతగా దోహదపడాలని ఆయన సూచించారు. అలాగే వీరికి కావలసిన మరింత ఎక్స్పోజర్ శిక్షణలు కొరకు క్షేత్ర స్థాయిలో సందర్శింపజేసి నైపుణ్య మెలికలు పెంచుతామని వారికి వివరించారు. అలాగే ఎంట్రీ ప్రోగ్రామ్ ఆక్టివిటీ ద్వారా వచ్చే నిధులను గ్రామంలో ఉన్న మౌలిక వసతులైన వీధిలైట్లు, రోడ్ రిపేర్లు మురికినీటి కాలువ రిపేర్లు కమ్యూనిటీ భవనం రిపేరు, తాగునీటి పైపుల లైన్ రిపేర్లు, రోడ్డు రిపేర్లకు వినియోగించుకోవచ్చని ఆయనే వివరించారు. అలాగే ఉమ్మడి చిత్తూరు జిల్లా డిఎన్టి సీడ్ ప్రాజెక్టు ఇంచార్జ్ ఢ పరివర్తన సేవా సంస్థ అధ్యక్షులు పి అమర్నాథ్ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులను పాఠశాలలో కళాశాలలో పంపి వారి ఉన్నత విద్యావంతులు చేసినట్లయితే డిఎన్టి బోర్డు ద్వారా అత్యున్నత స్థాయి శిక్షణలో కూడా ప్రభుత్వమే పూర్తిగా నిధులు భరించే అవకాశం కూడా ఉందని వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పరివర్తన సేవా సంస్థ కార్యకర్తలు ఈ వెంకటలక్ష్మి, జి నాగమణి డిసిపి ఎం భారతి, సీసీపీలు కే పూజ శృతిలయ, హేమావతి, లీలావతి,లక్ష్మి,ఈ పూజ, డిఎన్టి సంఘాలు లీడర్లు, సభ్యులు కమ్యూనిటీ లీడర్లు పాల్గొన్నారు. అనంతరం చివరగా సంఘ సభ్యులందరూ ఆనందం వ్యక్తం చేస్తూ డిఎన్టి బోర్డు కు మరియు ఎన్ ఎస్ ఎఫ్ డి సి ఢ ఎన్ఐఎంఎస్ఈ వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

## బలూచీలో వరుస దాడులు

ఐఈడి పేలుడుతో 14మంది పాక్ జవాన్ల దుర్మరణం

ఇస్లామాబాద్,మే8: బీఎల్ఏ వరుస దాడులతో పాక్ ఆర్మీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. పాక్ ఆర్మీ వాహనంపై బలూచ్ లిబరేషన్ ఆర్మీ దాడి చేసింది. ఐఈడీ బాంబులతో పాక్ ఆర్మీ వాహనాన్ని పేల్చివేసింది. మాచ్‌కుండ్ ప్రాంతంలో బీఎల్ఏ దళాలు ఐఈడీ పేల్చాయి. ఈ దాడిలో 14 మంది పాక్ సైనికులు మృతి చెందారు. బలూచిస్థాన్‌లోని బిలాన్ పర్వత ప్రాంతంలో ఈ ఘటన జరిగింది.వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రెండు దాడుల్లో 14 మంది పాక్ ఆర్మీ జవాన్లు హతమయ్యారు. బిలాన్‌లోని మాచ్‌లోని షోర్కాండ్ ప్రాంతంలో పాకిస్థాన్ సైనిక కాన్వాయ్‌పై బీఎల్ఏ రిమోట్ క్రంటోల్ ఐఈడీ దాడి చేసింది. ఈ దాడిలో 12 మంది సైనికులు మరణించారు. మరణించిన సైనికుల్లో స్పెషల్ ఆపరేషన్స్ కమాండ్ తారిక్ ఇమ్రాన్, సుబేదర్ ఉమర్ షరూక్ ఉన్నారు. ఈ పేలుడు ధాటికి వాహనం పూర్తిగా ధ్వంసమైంది. ఇక మరోచోట బీఎల్ఏ నిర్వహించిన రెండో దాడిలో ఇద్దరు పాక్ జవాన్లు మృతి చెందారు. కచ్‌లోని కులాగ్ టిగ్రామ్ ప్రాంతంలో పాక్ సైనికులను లక్ష్యంగా చేసుకుని ఐఈడీ పేలుడు బాంబులు అమర్చి ఇద్దరు సైనికులను హతమార్చారు. ఈ రెండు దాడులు తామే చేశామని బీఎల్ఏ ఓ ప్రకటనను కూడా విడుదల చేసింది. అంతే కాకుండా పాక్ ఆర్మీపై బీఎల్ఏ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. పాకిస్థాన్ ఆర్మీని కిరాయి ముఠాగా ప్రకటనలో తెలిపింది. కాగా.. రెండు రోజుల క్రితం కూడా బలూచిస్థానలో జరిగిన ఉగ్రదాడిలో ఏడుగురు పాక్ ఆర్మీ ప్రాణాలు కోల్పోయారు. కచ్ జిల్లాలోని మాచ్ ప్రాంతంలో పాక్ ఆర్మీ వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు ఐఈడీతో పేల్చేశారు. ఈ పేలుళ్లో ఏడుగురు పాక్ సైన్యం మృతి చెందారు. అయితే ఈ దాడికి పాల్పడింది



బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఉగ్రవాదులుగా పాకిస్థాన్ ఆర్మీ అనుమానిస్తోంది. మరోవైపు పాకిస్థాన్‌లోని లాహోర్‌లో వరుస పేలుళ్లు జరిగాయి. లాహోర్ వాల్టన్ రోడ్‌లోని సైనిక విమానాశ్రయం వెలుపల మూడు పేలుళ్లు సంభవించాయి. పేలుళ్లను పాకిస్థాన్ అధికారులు ధృవీకరించారు. అయితే పేలుళ్ల నష్టంపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ పేలుళ్లతో ముందస్తు చర్యల్లో భాగంగా లాహోర్ ఎయిర్‌పోర్టును మూసివేశారు. ఒక్కసారిగా పేలుళ్లు సంభవించడతో జనం భయంతో అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు.

## మద్యం స్కామ్ కేసులో నిందితులకు షాక్

ధనుంజయ్ రెడ్డి తదితరకుల బెయిల్ తిరస్కరణ

విచారణ ఈ నెల 13కు వాయిదా వేసిన సుప్రీం

న్యూఢిల్లీ,మే8: ఏపీ లిక్కర్ స్కాంలో నిందితులకు సుప్రీం కోర్టు షాక్ ఇచ్చింది. ఈ కేసులో నిందితులు కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, బాలాజీ గోవిందప్పలకు మధ్యంతర రక్షణ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. ఈ ముగ్గురికి ఏపీ హైకోర్టులో చుక్కెదురైన విషయం తెలిసిందే. ఈ కేసులో వీరికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు ఏపీ హైకోర్టు నిరాకరించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ నిందితులు సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గురువారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ ముగ్గురికి మధ్యంతర రక్షణ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరిస్తూ.. తదుపరి విచారణను ఈనెల 13కు వాయిదా వేసింది. ఈ కేసు మొదలైనప్పుడే ఈ ముగ్గురు కూడా ముందస్తు బెయిల్ కోసం సుప్రీం కోర్టుకు వచ్చారు. అయితే దీనికి సంబంధించిన కేసు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున.. అక్కడ న్యాయస్థానం తీర్పు ఇచ్చిన తర్వాత ఇక్కడకు రావాలని సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ పార్ధీవాలా, జస్టిస్ మహాదేవన్‌తో కూడిన ధర్మాసనం ఆదేశాలు చేసింది. ఈ క్రమంలో బుధవారం ఈ ముగ్గురు నిందితులు వేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణకు వచ్చింది. కానీ వీరికి బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు ధర్మాసనం నిరాకరించింది. దాంతో ఈరోజు సుప్రీం కోర్టు ముందుకు వచ్చిన ముగ్గురు నిందితులు.. హైకోర్టు నిరాకరించినందుకు తమకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని వినతి చేశారు. ఏపీ హైకోర్టులో



వీరికి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించినందున.. హైకోర్టులో పెండింగ్‌లో ఉండగానే సుప్రీంలో దాఖలైన ఈ పిటిషన్ నిరర్థకమైందని ఏపీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో గతంలో వేసిన పిటిషన్‌ను సవరణ అయినా చేయాలి లేదా కొత్త పిటిషన్ అన్నా దాఖలు చేయాలని.. అంతవరకు దీనిని అనుమతించవద్దని ముకుల్ రోహత్గీ చెప్పారు. రోహత్గీ వాదనలతో ఏకభవించిన కోర్టు.. గతంలో వేసిన పిటిషన్‌ను సవరించి మరో పిటిషన్‌ను దాఖలు చేసుకోవచ్చని సుప్రీం కోర్టు తెలిపింది. తదుపరి విచారణను ఈనెల 13కు వాయిదా వేసింది.

## డిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ సబియా పర్వీన్ ను కలిసిన ఏపీ హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్



కర్నూలు(విజయ సారథి):డిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ సబియా పర్వీన్ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ నూతన సభ్యులుగా బాధ్యతలు స్వీకరించిన సూరి మన్సూర్ అలీ ఖాన్ గురువారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా డిఎండబ్ల్యూఓ రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ శుభాకాంక్షలు తెలియజేసి, సన్మానించడం జరిగింది. పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే హజ్ యాత్రికులకు సేవ చేసే అవకాశం లభించడం ఓ అరుదైన అవకాశమని ఈ బాధ్యతను విజయవంతంగా నిర్వహించాలని డిఎండబ్ల్యూఓ ఆకాంక్షించారు. అనంతరం మైనార్టీ అంశాలపై చర్చించడం జరిగింది.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరావు



.జగ్గంపేట(విజయ సారథి):కాకినాడ జిల్లా జగ్గంపేటస్థానిక కాకినాడ రోడ్ లోని బాలాజీ జ్యువెలర్స్ ఎదురుగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వేసవికాలంలో ప్రతి రోజు బాటసారిలకు, వాహన శోధకులకు ప్రజలకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం 54 రోజులుగా నిర్వహిస్తున్నారు. గురువారం గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామానికి చెందిన నీలిఅర్జునరావు 54వ రోజు గురువారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొండబాబు) ముఖ్యఅతిథిగా హాజరై మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామనిఎవరైనా వాళ్ళ పెళ్లిరోజు లేదా పుట్టినరోజు జరుపుకుంటే ఆరోజు మజ్జిగ పంపిణీ నిర్వహించాలనుకునేవారు వాసవి క్లబ్ వారిని సంప్రదించి ప్రజల దాహార్తిని తీర్చాలని కొండబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాసవి గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, వీర్రాజు, మానేపల్లి రామానుజ, మాతం శెట్టి నారాయణ,నేతల శ్రీనివాస్ కుమార్ ఉద్దగిరి కామేష్, కాకి ఆనంద్, కాకి విజయ్ కుమార్ జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం సభ్యులు,వాసవి , వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఏపీడబ్ల్యూజేఎస్ పదకొండవ రాష్ట్ర మహాసభ సమావేశం



తిరుపతి(విజయ సారథి):ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ సమైక్య 11వ రాష్ట్ర సమావేశం బుధవారం తిరుపతిలోని యూత్ హాస్టల్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జర్నలిస్టు, బిజెపి నాయకులు గవ్వల అశోక్ ముఖ్య అతిథిగా యూనియన్ నాయకుల ఆహ్వానం మేరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశ అభివృద్ధిలో మీడియా పాత్ర కీలకమైందని కొనియాడారు. జర్నలిస్టులు సొంత కుటుంబ ఆర్థిక ప్రయోజనాలను త్రుణప్రాయంగా విస్మరించి, ఎండనక, వాననక ప్రతిరోజు నిత్యం అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ, ప్రభుత్వాల పనితీరును ప్రజలకు వాస్తవాలను తెలియజేయడం ఎందరో నేటితరం జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆంధ్రప్రదేశ్లో జర్నలిస్టుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాను ఎల్లప్పుడూ జర్నలిస్టులకు అందుబాటులో ఉంటానని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమాజంలో పలుచోట్ల జర్నలిస్టులపై భౌతిక దాడులకు పాల్పడుతున్న వారిపట్ల ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఇటీవల కాలంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న యూట్యూబ్ ఛానల్, స్మాల్ పేపర్స్ లో పనిచేస్తున్న కొందరు జర్నలిజం వృత్తికి పెను ప్రమాదంగా తయారవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి విచ్చేసినటువంటి మీడియా మిత్రులు మాజీ జర్నలిస్ట్, బిజెపి నాయకులు గవ్వల అశోక్ ని మెమొంటో, పుష్పగుచ్చాలు అందజేసి, శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రామకృష్ణ, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రామారావు, ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, వివిధ జిల్లాలకు చెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

# వాసవి మాత జయంతి సందర్భముగా అన్నదాన కార్యక్రమం

,మహబూబ్ నగర్(విజయ సారథి):ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవి మాత జయంతి సందర్భంగా పాలమూరు క్రిష్టియన్ కాలనికి చెందిన సేవాభూషణ్ అవార్డు గ్రహీత నిచ్చనమెట్లరాజేంద్రప్రసాద్ ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెల్పుతూ, పాలమూరు రైల్వేస్టేషన్ చౌరస్తాలో కొందరికి అన్నసంతర్పణ చేయడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతు మనిషికి పుట్టుక, మరణం అనేవి సహజ సిద్ధమని వాటిని పేదవారు కాని ఎంతటి ధనవంతులు కాని ఆపలేరని. వీటి రెండింటి మధ్య జీవితం అనేది ఒడిదుడుకుల మధ్య సాగుతుందని, మన జీవితానికి ముఖ్యంగా కావల్సినవి కుడు,గూడు,గుడ్డ.మనిషి ఎ పని చేయాలన్న ముక్యంగా కాసింత ఆహారం కావాలి.



అయితే ప్రస్తుత సమాజములో కొందరు సరిగా ఆహారం అందక ఒక పూటకూడా భోజనం చేయలేని వారు కొందరు వున్నారు.నేను ముఖ్యంగా ప్రతి ఒక్కరికి ఒక విషయం చెప్పాదల్చుకున్నాను. మనము మన నిత్య జీవితంలో ఎంతో డబ్బును వృధాగా ఖర్చు చేస్తూ ఉంటాము. దానిలో నుంచి కాసింత పేదవారికి “వస్తురూపములో “ ఇవ్వండి. మేమైతే మాకు వున్న దానిలో నుంచి కాసింత ఈవిధంగా పేదవారికి ఆకలి తీర్చడం జరుగుతున్నది. అంతేకాకా కరోనా సమయంలో ప్రతిరోజు సాయంత్రం ప్రభుత్వ ఆసుపత్రి, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో వున్న వారికి మా అమ్మ వరలక్ష్మి గారు చేసిన మా ఇంటి వంటగా నిత్యము అందించాము. అదేవిదంగా నిరుపేదలకు 13 రకాల నిత్యవసర వస్తువులను అందించాము.అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లలకు, పాఠశాలలోని పిల్లలకు అక్షరమాల పఠలను అందించడము. పలకలు, పరీక్ష ప్యాడ్స్ ను, ఎండాకాలం చల్లటి మజ్జిగను అందిస్తూ మాకు వున్న దానితో సహాయము చేస్తూవున్నాము. సేవలకు ఎవరు విలువకట్టలేరని రాజేంద్రప్రసాద్ చెప్పారు.

# ఆపరేషన్ సిందూర్ జయహో...

## ఉగ్రవాదం అంతం.. మోడీజీ పంతం

## ఆపరేషన్ సింధూర్ పై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

కాకినాడ(విజయ సారథి): కాకినాడ జిల్లా జగ్గంపేటఉగ్రవాదాన్ని అంతం చేయడమే ప్రధాని నరేంద్ర మోడీ పంతమనిజగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. గురువారం స్థానిక రావులమ్మ నగర్ లోని పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాక్ ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సింధూర్ పేరిట చేసిన దాడులను స్వాగతించారు.ఆపరేషన్ సిందూర్ విజయంతో భారతదేశ సైనికుల సత్తా ప్రపంచానికి మరోసారి తెలిసిందని అన్నారు. టెర్రరిస్టు స్థావరాలపై మన దేశ సైనికులు చేసిన దాడి దృశ్యాలను ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారని తెలిపారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వం కోసం మోడీ అనుసరిస్తున్న విధానాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సింధూర్ దాడులతో ఉగ్రవాదులకు భారత్ తీవ్ర హెచ్చరికలు జారీ చేసిందని అన్నారు. ఉగ్రవాదం ఏ స్థాయిలో ఉన్న అణచివేసేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉందని తెలిపారు. పహల్గాం కిరాతక దాడి దేశ ప్రజలను కలచివేసిందని, కిరాతక ఉగ్రవాదులను అణచివేసే దిశగా ప్రభుత్వం దాడులు నిర్వహించటం అభినందనీయమన్నారు. అమాయకులపై దాడి చేసిన ఉగ్రవాదులను, అంతమెందించేలా భారత్ చేసిన దాడులకు ప్రపంచ దేశాలన్నీ మద్దతు తెలపటం, దేశానికే గర్వకారణం అన్నారు. సాధారణ పౌరులకు హాని కలిగించకుండా దాడులు చేసి ముష్కరులకు సరైన సమాధానం ఇచ్చిందని తెలిపారు. ఉగ్రవాదుల స్థావరాలపై ప్రజలకు హాని కలగకుండా ఖచ్చితమైన ప్రాంతాల్లో దాడులు చేయడం మన దేశ టెక్నాలజీ, శక్తి సామర్థ్యాలు ప్రపంచ దేశాలకు తెలిశాయని అన్నారు. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి దేశంలో అంతర్గత కలహాలు సృష్టించాలని ప్రయత్నించిన పాక్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలను భారత ప్రజలు కుల మతాలకతీతంగా సమైక్యంగా ఆపరేషన్ సింధూర్ పేరిట చేసిన దాడులను స్వాగతించారు.ఆపరేషన్ సిందూర్ విజయంతో భారతదేశ సైనికుల సత్తా ప్రపంచానికి మరోసారి తెలిసిందని అన్నారు. టెర్రరిస్టు స్థావరాలపై మన దేశ సైనికులు చేసిన దాడి దృశ్యాలను ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారని తెలిపారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వం కోసం మోడీ అనుసరిస్తున్న విధానాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సింధూర్ దాడులతో ఉగ్రవాదులకు భారత్ తీవ్ర హెచ్చరికలు జారీ చేసిందని అన్నారు. ఉగ్రవాదం ఏ స్థాయిలో ఉన్న అణచివేసేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉందని తెలిపారు. పహల్గాం కిరాతక దాడి దేశ ప్రజలను కలచివేసిందని, కిరాతక ఉగ్రవాదులను అణచివేసే దిశగా ప్రభుత్వం దాడులు నిర్వహించటం అభినందనీయమన్నారు. అమాయకులపై దాడి చేసిన ఉగ్రవాదులను, అంతమెందించేలా భారత్ చేసిన దాడులకు ప్రపంచ దేశాలన్నీ మద్దతు తెలపటం, దేశానికే గర్వకారణం అన్నారు. సాధారణ పౌరులకు హాని కలిగించకుండా దాడులు చేసి ముష్కరులకు సరైన సమాధానం ఇచ్చిందని తెలిపారు. ఉగ్రవాదుల స్థావరాలపై ప్రజలకు హాని కలగకుండా ఖచ్చితమైన ప్రాంతాల్లో దాడులు చేయడం మన దేశ టెక్నాలజీ, శక్తి సామర్థ్యాలు ప్రపంచ దేశాలకు తెలిశాయని అన్నారు. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి దేశంలో అంతర్గత కలహాలు సృష్టించాలని ప్రయత్నించిన పాక్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలను భారత ప్రజలు కుల మతాలకతీతంగా సమైక్యంగా ఆపరేషన్ సింధూరతో తిప్పి కొట్టారని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీనుమణి బాబు, అన్నవరం రిటైర్డ్ పి ఆర్ ఓ తులా రాము, బోదిరెడ్ల సుబ్బారావు, మండపాక అప్పన్న దొర, బండారు నాని తదితరులు పాల్గొన్నారు.



# దారిద్య్రరేఖకు దిగువన ఉన్న 20 శాతం నిరుపేదలకు బలమైన సాంఘిక సంక్షేమ కార్యక్రమాల ద్వారా చేయూత

## జిల్లాలో ఇప్పటివరకు 68,379 బంగారు కుటుంబాలను గుర్తించాం

## సమాజంలోని సంపన్న వర్గాలైన ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు, పైస్థాయి ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, ఉన్నత స్థాయిలో ఉన్న 10 శాతం వక్తులను గుర్తించి వారి ద్వారా దిగువ ఉన్న 20 శాతం కుటుంబాలకు సహాయం అందించేలా చర్యలు

## ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడేప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## ప్రెస్ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్




అనంతపురం(విజయ సారథి):అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో గురువారం జీరో పావర్టీ పి4 బంగారు కుంటుంభం, మార్గదర్శి కార్యక్రమం, అకాల వర్షాల వల్ల వచ్చే ఉరుములు, మెరుపుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం, దాతల, ప్రజల భాగస్వామ్యం (పి 4) – ప్రభుత్వ విధానమని, రాష్ట్రంలోని దారిద్య్రరేఖకు దిగువన ఉన్న 20 శాతం నిరుపేదలను, బలమైన సాంఘిక సంక్షేమ కార్యక్రమాల ద్వారా చేయూతనిచ్చి వారిని దారిద్ర్యం నుండి బయటపడేలా రాష్ట్ర ప్రభుత్వం ఒక క్రొత్త విధానానికి ‘శ్రీకారం’ చుట్టిందన్నారు. ‘వికసిత్ భారత్’ లో భాగంగా ‘స్వర్ణాంధ్ర 2047’ క్రింద రాష్ట్రాన్ని రూ.2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్ది మన రాష్ట్ర తలసరి ఆదాయాన్ని ౩43,000 లకు (సుమారు రు.50,00,000) పెంచడానికి మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పథకాలను రచించిందని, ‘స్వర్ణాంధ్ర 2047’ దార్శనికతలో భాగంగా మన ముఖ్యమంత్రి 10 సూత్రాలను’ రూపొందించడం జరిగినది, అందులో అతి ముఖ్యమైనది “పేదరిక నిర్మూలన” అని అన్నారు.’స్వర్ణాంధ్ర ఏ 2047’ లో భాగంగా అతి ముఖ్యమైన ఈ “పేదరిక నిర్మూలన” లక్ష్యాన్ని చేరుకోవడానికి కేవలం ప్రభుత్వమే కాకుండా సమాజం యొక్క సమిష్టి కృషి కూడా చాలా అవసరమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ (పి 4 పాలసీ) అనే విధానాన్ని అమలులోకి తెచ్చిందని, దీని ద్వారా దాతల వనరులను, సేవలను ఒక భాగస్వామ్య విధానంలో వినియోగించుకొని తద్వారా వచ్చే ఉత్పాదకతను ప్రజలు ఉపయోగించుకొనేలా చేసి పేదరికాన్ని నిర్మూలించడానికి పథకాలు రచిస్తోందన్నారు. ఇందులో భాగంగా సమాజంలోని సంపన్న వర్గాలైన ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు పైస్థాయి ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న 10 శాతం వక్తులను గుర్తించి వారి ద్వారా సమాజంలో దిగువ ఉన్న 20 శాతం కుటుంబాలకు సహాయం అందించడం జరుగుతుందన్నారు. అంతిమంగా సంపన్న కుటుంబాలు సాంప్రదాయ దాతృత్వాన్ని అధిగమించి, గొప్ప నిబద్ధతతో వ్యవహరించి అణగారిన కుటుంబాన్ని తమ స్వంత కుటుంబముగా దత్తత తీసుకొని, వారి ఆర్థిక, ప్రణాళిక, విద్య మరియు కెరీర్ ఎంపికలపై సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడంలోను, కష్టాల్లో ఉన్న వారి పిల్లల విద్యకు నిధులు సమకూర్చడంలోను, సూక్ష్మ తరహా పరిశ్రమలు ప్రారంభించడానికి స్వయం సహాయక బృందాల సభ్యులకు ఆర్థిక లేదా వస్తుపరమైన రూపాలలో సహాయం అందించడంలోను, యువత దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వానికి దారితీసే ఉద్యోగాలను పొందడంలోను, వృత్తిపరమైన నైపుణ్యత కలిగిన వారు ఉపాధి అవకాశాలను సులభతరం చేస్తూ సహాయపడంలోను, ప్రతి కుటుంబం ప్రభావవంతమైన ఫలితాలను సాదించడానికి విభిన్న మార్గాలను దాతృత్వ విలువలతో కూడిన పి 4 సహకరిస్తుందన్నారు. సంపన్న వర్గాలైన 10 శాతం మందిని మార్గదర్శులుగా, దిగువ ఉన్న 20 శాతం కుటుంబాలను బంగారు కుటుంబాలుగా నిర్వచించడం జరిగిందని, ప్రభుత్వం దగ్గర వున్న డాటా మరియు సర్వేల ఆధారంగా బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, జిల్లాలో ఇప్పటివరకు 68,379 బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు.బంగారు కుటుంబాలను మార్గదర్శకులతో అనుసందానం చేయడనికిగాను ప్రత్యేకంగా వెబ్ సైటును ప్రభుత్వము రూపొందించిందని, బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలనుకునే మార్గదర్శకులు ఈ వెబ్ సైటులో రిజిస్టర్ చేసి, లాగిన్ అయ్యి, వారు దత్తత తీసుకోవాలనుకున్న జిల్లా, నియోజకవర్గము, మండలము మరియు గ్రామము సచివాలయమును ఎంపికచేసుకొని అందులోగల బంగారు కుటుంబాల జాబితా నుండి దత్తత తీసుకోవాలి అనుకుంటున్న బంగారు కుటుంబము లేదా కుటుంబాలను ఎంచుకోవచ్చున్నారు. జిల్లాలోని ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు సంపన్న కుటుంబాలు ముందుకు వచ్చి పేదలకు సహాయం చేయవలసిందిగా కోరుకుంటున్నామన్నారు.వర్షాల వేళ ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఏపీ విపత్తుల సంస్థ సూచనల మేరకు జిల్లాలో అకాల వర్షాలతోపాటు పలు చోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడేప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏపీ విపత్తుల సంస్థ టెక్స్ట్ మెసేజ్ లు పంపుతున్నారని, ఆర్టిజిఎస్ నుంచి వస్తున్న సూచనలను తెలియజేస్తున్నామన్నారు. ఎవరు చనిపోకుండా ప్రతి ఒక్కరి ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. మెరుపులు మరియు ఉరుములు, తుఫానుల సమయంలో, అత్యంత కీలకమైన భద్రతా చర్యగా దృఢమైన భవనం లేదా పూర్తిగా మూసివున్న వాహనం లోపల ఆశ్రయం పొందాలన్నారు. చెట్లు, టవర్స్, పోల్స్, పొలాలు, బహిరంగ ప్రదేశాల్లో ఎవరూ ఉండరాదన్నారు. సురక్షితమైన భవనాల్లో ప్రతి ఒక్కరూ ఆశ్రయం పొందాలని, వర్షాల వేళ అందరూ తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. వాతావరణ సూచనలను గమనించి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతున్నప్పుడు బయట పనులు, కార్యక్రమాలు వీలైనంత వరకు ఆపుకోవాలన్నారు. పొలాల్లో పనిచేసే రైతులు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు, పశుకాపరులు, గొర్రెల కాపరులు, సురక్షితమైన భవనాలలోకి వెళ్ళాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో ఉన్నట్లయితే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, లేకుంటే రబ్బరు చెప్పులను ధరించి చెవులను మూసుకొని మోకాలిపై కూర్చోవాలన్నారు. ఇంట్లో ఉన్నట్లయితే కిటికీలు, తలుపులు మూసివేయాలని, ఉరుముల శబ్దం ఆగిపోయిన తర్వాత కూడా 30 నిమిషాల వరకు ఇంట్లోనే ఉండి రక్షణ పొందాలన్నారు. పిడుగు భాదితుడిని సత్వరమే దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి తరలించాలన్నారు. ఉరుములు, మెరుపులు సంభవించినప్పుడు చెట్ల క్రింద, చెట్ల సమీపంలో, టవర్లు, చెరువుల దగ్గర ఉండరాదన్నారు. బహిరంగ ప్రదేశాలలో ఉన్న షెడ్లు, ఇంటి పైన ఇతర చిన్న నిర్మాణాలలో ఉండరాదని, ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతర పరికరాలు, చార్జ్ ఫోన్లు/మొబైల్స్ వినియోగించరాదన్నారు. పిడుగుల సమయంలో స్నానం చేయడం, చేతులను కడగటం, నీటిలో ఉండటం లాంటివి చేయరాదన్నారు. మోటరు సైకిళ్ళు, ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, ట్రాన్స్ ఫార్మర్స్ కు వ్రేలాడుతున్న విద్యుత్ తీగలకు మరియు ఇతర ఇనుప వస్తువులకు దూరంగా ఉండాలని సూచించారు. ఏప్రిల్ నెలలో 21వ తేదీన జరిగిన అకాల వర్షాలు వల్ల వ్యవసాయ రంగానికి సంబంధించి 15.90 కోట్ల రూపాయలు, హార్టికల్చర్ కు సంబంధించి 43 లక్షల రూపాయల నష్టం జరిగిందన్నారు. అలాగే మే మూడవ తేదీన వ్యవసాయ, ఉద్యాన పంటలకు సంబంధించిన నష్టాల గురించి నివేదికలు పంపించడం జరిగిందన్నారు.గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఈ నెల 9వ తేదీన జిల్లా పర్యటనకు వస్తున్నారన్నారు. శుక్రవారం ఉదయం 11:25కి వజ్రకరూరు మండలం ఛాయాపురం వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ కు చేరుకుంటారని, తర్వాత హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను తనిఖీ చేసి అధికారులతో సమావేశం అవుతారన్నారు. అనంతరం ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొంటారని, కార్యక్రమం అయిన తర్వాత హెలిప్యాడ్ చేరుకుని అక్కడ నుంచి పుట్టపర్తికి వెళ్లి అనంతరం బెంగళూరుకు వెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కోసం అన్ని రకాల చర్యలు చేపడుతున్నామన్నారు.ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ లో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, సిపిఓ అశోక్ కుమార్, కలెక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి పాల్గొన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com